ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No. H 543

ఉదయం

TELEPHONE : 4343

File Copy
Press Information Bureau
Public Relations

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు. పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో. బా.నెం. 334 విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు 12/12/68

సంపుటి 9 సంచిక 172 విజయవాడ, డిసెంబర్ 24, 1968 మంగళవారం 6 పేజీలు 12 పైసలు

కాఫీని ప్రేమించేవారికి ఒక దివ్యప్రసాదం
సిరిటోన్
ఇప్పుడు మనోహరమైన కాఫీతో కూడ లభిస్తున్నది!
ఈ అత్యుత్తమ ఆహార పానీయం చేయగల ఇతర గుణాలకు తోడు సిరిటోన్ (కాఫీ) చేయగలుగుతుంది.
సిరిటోన్ పుష్కలమైన కోకోతో కూడ లభిస్తున్నది.

చంద్రమండలం నౌకనుంచి కన్నులపండువగా చిత్రాలు

శూన్యాకాశంలో 1,20,000 మైళ్ళ ఎత్తునుంచి తొలిసారిగా టెలివిజన్ ప్రదర్శనం

వెలుగుతున్న తెల్లని బుడగవలె భూమండలం మనోహరమైన దృశ్యం

లక్ష్యం వైపు ముగ్గురు యాత్రికులు సురక్షితంగా ప్రయాణంచేస్తున్నట్టు ఫ్లయిట్ డైరెక్టర్ ప్రకటన

కేప్‌కెనెడీ, డిసెంబర్ 23—

చంద్రమండలానికి పయనిస్తున్న అపోలో - 8 రోదసీనౌక నుంచి పంపిన మొదటి చిత్రాలను నిన్న అమెరికన్ టెలివిజన్ ద్వారా ప్రదర్శించారు.

శూన్యాకాశంలో దాదాపు 120,000 మైళ్ళ ఎత్తునుంచి ఈ చిత్రాలు భూమికి చేరాయి.

అపోలో—8 యాత్రికులు ఫ్రాంక్ బోర్మన్ జేమ్సులోవెల్, విలియం యాండర్స్ ఆరోగ్యవంతులై ఉల్లాసంగా వున్నట్టు ఈ టెలివిజన్ చిత్రాలు తెల్పుతున్నాయి.

తమ రోదసీ నౌక క్యాబిన్‌లో ఆసీనులై వుండి, గంటకు 2,800 మైళ్ళ చొప్పున చంద్రమండలం వైపు ప్రయాణం చేస్తున్న ముగ్గురు యాత్రికుల చిత్రాలను నాల్గున్నర పౌనుల బరువుగల ఒక చిన్న టేలికెమేరా తీసింది. ఈ చిత్రాలు ఎంతో నేత్ర పర్వంగా, స్పష్టంగా వున్నాయి.

అపోలో నౌకలో ఫొటోలు తీయడానికి ఒక లాంగ్ రేంజ్ లెన్స్‌ను అమర్చారు. కాని అది చెడిపోయింది. అది అసలు ఫొటోలు తీయలేకపోయింది. అందుచేత ఇన్—క్యాబిన్ లెన్స్‌ను ఉపయోగించారు. కాని అదితీసిన భూమండలచిత్రం నిడుపాటిగా వున్నది. భూమి వెలుగుతున్న ఒక తెల్లని బుడగవలె వున్నట్టు అదిచూపుతున్నది.

రోదసీ నౌకా చోదకుడు బోర్మన్ ఇలా చెప్పాడు :

భూమండల దృశ్యాన్ని చూడడానికి తహతహలాడుతున్న ప్రేక్షకులకు ఆశాభంగం కల్గినందుకు నేను అసంతృప్తుడనై వున్నాను. నిజంగా అది సుందరమైన, మిక్కిలి సుందరమైన దృశ్యం. తెల్లని మబ్బులు ప్రక్కుకొనివున్న నీలిమైనవిమల వాతావరణంతో విలసిల్లుతున్నది."

ఈ తొలి ప్రదర్శనలో 20 నిమిషాల పాటు టెలివిజన్ చిత్రాలు ప్రసారితమైనాయి. ముగ్గురు రోదసి యాత్రికులు ఒకరితర్వాత వొకరు కెమేరాను ఉపయోగించారు.

రోదసీ నౌక క్యాబిన్ లోపలిభాగం చిత్రాలు కన్నులకు విందుగొల్పుతున్నాయి. గగనవీధుల కంఠధ్వనులు కూడా మిక్కిలి విస్పష్టంగా వినిపించాయి. వారు ముప్పురు తెలిపి, సొంపులతో విరాజిల్లుతున్నారు.

ఈ టెలివిజన్ ప్రదర్శన జరగబోయే ముందు షిప్పు మార్పు సందర్భంగా ఏర్పాటైన పత్రికా విలేకరుల సంక్షిప్త సమావేశంలో రోదసీ యాత్రికుల సందేశాన్ని గురించి నిరంతరం పరిశీలిస్తున్న చీఫ్ ఫిజీషియన్, డాక్టర్ చార్లెస్ బెర్రీ మాట్లాడుతూ ఇలా చెప్పాడు.

"బోర్మన్ పోయినరాత్రి కడుపు నొప్పి, విరేచనాలు, జ్వరం, వాంతులతో బాధపడ్డాడు కాని, హాంకాంగ్ ఫ్లూ సోకిన సూచనలు మాత్రంలేవు.

"యాండర్స్ కూడా అంతకుముందు ఒకసారి తనకు ఏదో తంత్రిప్పుతూవున్నట్టు తెలియజేశాడు. మొన్న అపోలో-8 రోదసీ నౌక భూకక్ష్యలో ప్రవేశించిన తర్వాత తనకు అస్థిమితంగా వున్నదని లోవెల్ చెప్పాడు.

"ముగ్గురు యాత్రికులకు హాంకాంగ్ ఫ్లూ ఇంజక్షన్‌లు ముందుగానే ఇచ్చాము."

టెలివిజన్ ప్రదర్శన విశేషాలు

టెలివిజన్ ప్రదర్శన జరుగుతుండగా ఒక దశలో రోదసి నౌకలోని కెమెరా తిరగబడి, చిత్రాలను తలక్రిందులుగా ప్రసారం చేస్తున్నప్పుడు పొట్ట చెక్కలయ్యేటట్టు నవ్వినట్టుగా గ్రౌండ్ కంట్రోలర్లకు వీక్షించింది.

ఎంతో దూరం నుంచి ప్రసారితమైన నవ్వులకి ఈ టెలివిజన్ చిత్రాలు అపోలో-7 రోదసీ నౌక పొందోలంత స్పష్టంగా, ప్రశస్తంగా వున్నాయి

ప్రదర్శన ప్రారంభమైన తర్వాత కొద్ది నిమిషాలకు చిత్రాలు కొంచెం కాంతివిహీనంగా కనిపించాయి, అంతట కంట్రోలర్లు ఇలా రిపోర్టు చేశారు :

"చిత్రాలు కనిపించడంలేదు. ఫొటోలు సరిగా లేవు."

ఆ తర్వాత వారు చిత్రాలు తిరిగి కనపడేవిధంగా సర్దుబాట్లు చేశారు.

ఫొటోలు మరల కనుపించగానే ఒక యాత్రికుడు మాట్లాడుతూ, తాను భూమి వైపు కెమెరా త్రిప్పుతున్నట్టు తలియజేశాడు కాని, టెలివిజన్ తెరలమీద భూమి ఒక చిత్ర మధ్యభాగంలో వెలుగుతున్న తెల్లని బుడగవలె కనిపించినది.

అటు తర్వాత ప్రదర్శితమైన చిత్రాలు చాల అందంగా వున్నాయి. జేమ్స్ లోవెల్ పనిచేస్తూ వుండడం విలియం యాండర్స్ భారరహిత స్థితిలో కెమెరాముందు తేలియాడుతూవుండడం ఈ చిత్రాలలో ప్రతిఫలించాయి.

కమాండర్ ఫ్రాంక్ బోర్మన్ ఇలా చెప్పాడు :

"మేము భూమికి, చంద్ర మండలానికి దాదాపు మధ్యలో వుండగా ఈ చిత్రాలు మీకు ప్రసారితమౌతున్నాయి.

"మనోహరమైన భూమి దృశ్యాన్ని మేము చూచి ఆనందంతో ఉప్పొంగిపోయాము. కాని, దానిపై మంచి చిత్రమేదీకూడా పంపలేక పోతున్నందుకు నేను విచారిస్తున్నాను.

"మేము ఆరోగ్యంగా ఉల్లాసవంతులై వున్నాము.

"మేము ఫొటోలు పంపడంలో ఎంతో జాగ్రత్తపడ్డాము, రోదసీనౌకలో ఏ భాగానికి ఎక్కువపేపు ఎండ తగలకుండా చూడడానికి మేము తక్కువవేగంతో పయనించాము. ఇది మేముచేసిన విన్యాసం, ఇది దాగుడు మూత వంటిది."

మొత్తం 24 దేశాలకు టెలివిజన్ చిత్రాల ప్రసారం

అపోలో యాత్రికుల టెలివిజన్ చిత్రాలు సోవియెట్ యూనియన్ సమేతంగా 24 యూరోపియన్ దేశాలకు ప్రసారితమైనవని "నాసా" అధికారి తెలియజేశారు.

జపాన్, కెనడా, మెక్సికోలలో కూడా ఈ చిత్రాలు ప్రదర్శితమైనాయి.

రోదసీ యాత్రికులకు ఫ్లూ

అపోలో రోదసీ నౌకలో చంద్ర మండలం వైపు పయనిస్తున్న రోదసీ యాత్రికులు ఫ్రాంక్ బోర్మన్, విలియం యాండర్స్ తమకు కులాసాగా లేదని నిన్న తెలియజేశారు.

వారికి హాంగ్‌కాంగ్ ఫ్లూ తగిలి వుంటుం దేమోనని రోదసి అధికారులు భయపడుతున్నారు.

హ్యూస్టన్ రోదసీ యాత్రా కేంద్రం నుంచి పబ్లిక్ ఎయిర్స్ ఆఫీసర్ పాల్‌హానీ ఇలా చెప్పారు :—

"నేను డాక్టర్‌ను కాను. కాని, ఆసియా ఫ్లూ సోకినదేమోనని నేను అభిప్రాయపడుతున్నాను."

అపోలో నౌక రెండవరోజు చంద్ర మండలం యాత్ర జరుపుతుండగా హ్యూస్టన్‌లో ఒక ప్రయివేట్ వాయిస్‌లేప్ ద్వారా రోదసీ యాత్రికుల అనారోగ్యాన్ని గురించి సమాచారం అందింది.

ఒక ప్రయివేట్ సంభాషణలో రోదసీ యాత్రికులు తమ ఆరోగ్యాన్ని గురించి

(మిగతా 2 వ పేజీలో)



అపోలో రోదసీ నౌకకు వాహనమైన శాటర్న్ రాకెట్

బెనారస్ యూనివర్శిటీలో ఇటీవల చెలరేగిన కల్లోలానికి కారణాలు

—విచారణకు కమిటీ నియామకం

న్యూఢిల్లీ, డిసెంబర్ 23—

బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో ఇటీవల పెచ్చరిల్లిన అశాంతి, ఆందోళనల గురించి విచారణ జరపడానికి ఇండియా మాజీ ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ పి. బి. గజేంద్ర గడ్కర్ అధ్యక్షుడుగా ఒక కమిటీని నియమించారు.

బెనారస్ యూనివర్శిటీ విజిటర్ హోదాలో రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ కమిటీని ఏర్పాటు చేశారు.

ఈ కమిటీలో ఒకజడ్జి ఇద్దరు ప్రఖ్యాత విద్యావేత్తలు సభ్యులుగా వున్నారు.

యూనివర్శిటీలో ఏర్పడిన పరిస్థితిని చక్కబరచి క్రమశిక్షణను, లను పెంపొందింపడానికి తగ్గట్టు గురించి సిఫారసులు చేయవలసిందిగా ఈ కమిటీని కోరారు.

కమిటీలోని సభ్యులు వీరు : బొంబాయి హైకోర్టు న్యాయమూర్తి శ్రీ వి.ఎస్. దేశాయ్, ఇండియా, సింహళం అంతర్విశ్వ విద్యాలయ సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎస్. కె. బోస్; రాజస్థాన్ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. సి. పెరోత్తా.

విద్యామంత్రి డాక్టర్ త్రిగుణసేన్ నేడు రాజ్యసభలో ఈ కమిటీ సభ్యుల పేర్లను ప్రకటించారు. యూనివర్శిటీ అవరణలో చెలరేగిన కల్లోలంపై చర్చ జరిగిన సందర్భంలో పరిస్థితిని విచారణ జరిపే నిమిత్తం కమిటీని నియమించాలని సభలోని అన్ని వర్గాలవారు కోరిన విషయాన్ని డాక్టర్ సేన్ గుర్తుకు తెచ్చారు.

ప్రెసిడెంట్ డిగోల్ నేపాల్, ఇండియాల సందర్శన

ఖట్మండూ, డిసెంబర్ 23— ఫ్రాన్సు ప్రెసిడెంట్ డిగోల్ వచ్చే సంవత్సరం పూర్వార్థంలో నేపాల్‌ను, ఇండియాను సందర్శించనున్నట్టు తెలియవచ్చింది.

ఈ విషయాన్ని నే డిక్కడ నేపాల్‌లోని ఫ్రెంచి రాయబారి శ్రీ జీన్ ఫ్రాంకయిస్ పత్రికా విలేకరులకు వెల్లడిస్తూ ఇండియా, నేపాల్‌ల సమేతంగా కొన్నిఆసియన్ దేశాలు ఇదివరకే ప్రెసిడెంట్ డిగోల్‌ను ఆహ్వానించినట్టు తెలియజేశారు.

డిగోల్ వర్యుడిన కార్యక్రమం ఇంకా నిర్ణయం కానప్పటికీ, అయన వచ్చే సంవత్సరం ప్రథమార్థంలో ఇండియా, నేపాల్‌లను సందర్శించడం ఖాయమని ఆయన చెప్పారు.

వారణాసి, డిసెంబర్ 23— తనకు రక్షణ ఇవ్వడానికి యూనివర్శిటీ అధికారులు నిరాకరించినందు వలన తప్పనిసరిగా తాను ఇక్కడ జరుగుతున్న పరీక్షలకు హాజరుకావడానికి పోలీసుల రక్షణ కోరవలసి వచ్చిందని బెనారస్ హిందూ యూనివర్శిటీ విద్యార్థి సంఘం నాయకుడు అరోపించారు.

పార్లమెంటుకు మంత్రి ఎంతవరకు బాధ్యుడు?

రాజ్యసభలో పూనాచా, భూపేష్‌ల వాగ్వాదం

న్యూఢిల్లీ, డిసెంబరు 23—

ఒక మంత్రి విధానాలకు సంబంధించిన అంశాలపై మాత్రమే పార్లమెంటుకు బాధ్యుడుకాని, కార్య నిర్వహణ అంశాలపై కాదన్న తన అభిప్రాయంపై రైల్వే మంత్రి శ్రీ సి ఎం. పూనాచా రాజ్యసభలో శ్రీ భూపేష్‌గుప్తా, ఇతర ప్రతిపక్ష సభ్యులతో ఘర్షణపడ్డారు.

రైళ్ళ నిర్వహణ, ప్రమాదాల గురించి వచ్చిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పే సందర్భంలో ఆయన తమ అభిప్రాయం చెప్పారు.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా, శ్రీ పూనాచా సూత్రం పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధంగా వున్నదని పేర్కొన్నారు. రైల్వేలలో జరిగిన ప్రతిసంఘటనకు, అది నిర్వహణకు లేదా మరిదేనికి సంబంధించినప్పటికి మంత్రి పూర్తి బాధ్యత వహించవలసి వున్నదని ఆయన పేర్కొన్నారు.

నిర్వహణకు సంబంధించిన అంశాలలో ప్రత్యక్షంగా ఎవరు బాధ్యులయినదీ, పరోక్షంగా ఎవరు బాధ్యత వహించేది మంత్రి తెలియజేయాలని జనసంఘ్ నాయకుడు శ్రీ పీతాంబరదాస్ అడిగారు.

ఒక పెద్ద రైలు ప్రమాదం సంభవించిన వెంటనే రైల్వేమంత్రిగా తన పదవికి రాజీనామా చేసి ఆదర్శాన్ని చూపిన స్వర్గీయ లాల్‌బహదూర్ శాస్త్రిని శ్రీయుతులు గుప్తా, రాజ్‌నారాయణ్ (ఎస్. ఎస్. పి.), ములాగోవిందరెడ్డి (పి. ఎస్. పి.) ఉదాహరణగా చూపారు.

తన మంత్రిత్వశాఖలో జరిగిన మంచి చెడులకు ప్రతి మంత్రి బాధ్యత వహించవలసినదేనని గోవిందరెడ్డి చెప్పారు.

రైల్వేలలో జరిగే అవకతవలకు మంత్రి రాజీనామా ఇవ్వాలని తాను కోరనిపక్షంలో ఇవే సంఘటనలు ప్రతిరోజు జరగవచ్చునని, మంత్రి విల్లించిన సూత్రం కొత్తగా వున్నదని, తావింతవరకు అటువంటి సూత్రాలను వినలేదని, దీనిని అమోదించడానికి వీలులేదని కాంగ్రెసు సభ్యుడు శ్రీ అర్జున్ అరోరా అన్నారు.

తన సూచనపై భూపేష్‌గుప్తా తెలిపిన విరసన ప్రకటన అనంతరం మంత్రి పూనాచా సమాధానం చెబుతూ, ప్రశ్నోత్తరాల కాలంలో తాను సమాచారం మాత్రమే అందివ్వగలనని విధానాలపై వ్యాఖ్య చేయజాలనని పేర్కొన్నారు.

గుప్తా : మంత్రి ఈ విధంగా తప్పించుకొనలేరు.

ఈ అంశంపై సభాధ్యక్షులు రూలింగ్ ఇవ్వాలని సభ్యుడు కోరారు. ప్రశ్నోత్తరాల సమయంలో పాలసీ సమస్యలపై చర్చ జరగరాదని శ్రీ గిరి తమ అభిప్రాయం వ్యక్తంచేశారు. పాలసీకి సంబంధించిన అంశాలను బడ్జెటు చర్చలలో లేవనెత్తవచ్చునని ఆయన సూచించారు.

పాలసీ సమస్యలపై నేను చర్చించడం లేదు. మంత్రి ప్రకటననుబట్టి నిర్వహణలోపాల విషయంలో మంత్రి సభకు బాధ్యత వహించవలసినట్లుగా లేదా అన్న విషయం తెలుసుకుందామన నా ఉద్దేశం అని శ్రీ గుప్తా అన్నారు.

సభాధ్యక్షులు : తాను ఏమాత్రం బాధ్యుడనుకానని ఆయన (మంత్రి) చెప్పారా?

శ్రీ గుప్తా : పార్లమెంటరీ సంప్రదాయాలలో మంత్రికి ఏ బి సీ లు కూడా తెలియవు.

రైల్వేలలో విధానాలు రూపొందించే విషయంలో ఢిల్లీలోవున్నదని రోజువారి రైళ్ళ నిర్వహణ మాత్రం విభిన్న స్థాయిలలో జరుగుతుందని శ్రీ పూనాచా పేర్కొన్నారు.

తీవ్రప్రమాదం సంభవించినప్పుడు సంఘటన వాస్తవాలను సభ ముందు పెట్టవలసిన బాధ్యత నాకున్నది. అయితే లోటు

(మిగతా 4వ పేజీలో)

20 లక్షల ఎకరాలకు అదనంగా నీటివసర్లు

రానున్న అయిదేళ్లలో లభించగలవని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 23—

వచ్చే అయిదేళ్ళలో వివిధ పథకాల క్రింద అదనంగా ఇరవై లక్షల ఎకరాలకు సేద్యపు సౌకర్యాలు సమకూర్చడం సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వం విశ్వసిస్తున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి వెల్లడి నే డిక్కడ చెప్పారు.

ప్రాథమిక భూమి తనఖా సహకార బ్యాంకుల సప్తమ మహాసభను సెంట్రల్ బ్యాంకులో నేటి ఉదయం ఆయన ప్రారంభించారు.

పదిహేను సంవత్సరాల క్రితం పది లక్షల ఎకరాలు సేద్యంకాగా వచ్చే ఏడాదికి 20 లక్షల ఎకరాలకు రాష్ట్రంలో సేద్యపు వసతులు సమకూర్చడం జరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. సభను రాష్ట్ర సహకార మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి అధ్యక్షత వహించారు.

ఏ రాష్ట్రంలోను సంభవించని ఈ అసమానమైన పురోగతిని ఆయన వివరిస్తూ, సేద్యం క్రిందకు రాగల నీటి పారుదల సౌకర్యాలు వున్న మొత్తం భూమిని సాగు క్రిందకు తేవడానికి, కృతనిశ్చయంతో కష్టపడి పనిచేయాలని ప్రాథమిక భూమి తనఖా సహకార బ్యాంకు ప్రతినిధులకు ఉద్బోధించారు.

ఉత్పత్తిని శరవేగ పెంచాలని ఆయన ఉద్ఘాటించారు.

సకాలంలో రైతులకు సహాయం చేయవలసిన భూమి తనఖా బ్యాంకుల కృషిలో ఏ మాత్రం పొరపాటు దొర్లినా సేద్యపునీరు వృథాకావడంగా పరిణమిస్తుందని ముఖ్యమంత్రి బ్యాంకు ప్రతినిధులను హెచ్చరించారు.

ఎక్కువ ఇబ్బంది లేకుండా రైతులకు అప్పులు ఇవ్వవలసిందని ముఖ్యమంత్రి సలహా ఇచ్చారు.

ప్రతి తడవ రైతులు హైదరాబాద్‌కు పరుగెత్తవలసిన ఎలిలేకుండా తన కార్యక్రమాలు సమ్మిళితం, వికేంద్రీకరించవలసిందని సెంట్రల్ బ్యాంకికి ముఖ్యమంత్రి సలహా ఇచ్చారు.

అధ్యక్షత వహించిన సహకార మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి రైతుల నుంచి దరఖాస్తులు అందినవెంటనే అప్పులుమంజూరు చేయవచ్చునేమో పరిశీలించవలసిందనిప్రతి విధులకు విజ్ఞప్తిచేశారు

రైతులకు అప్పులు ఇవ్వడంలో షెడ్యూల్డ్ బ్యాంకులతో కనుక సహకార సంస్థలు పోటీ పడలేక పోయినట్టయితే అసలు ఈ సహకార సంస్థలు వుండే అవస్కారమేలేదని శ్రీ విజయభాస్కరరెడ్డి హెచ్చరించారు.

బ్యాంకు చైర్మన్ శ్రీ కె. వెంగళరెడ్డి స్వాగత పత్రం సమర్పించారు.

1969 జూన్ నాటికి ఎన్ని ప్రాంతీయ అభివృద్ధి పథకాలను వీరైతే అన్నింటిని, అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషన్ ఇచ్చే సౌకర్యాలను అందుకొనడం కొనడం ద్వారా, పూర్తిచేయాలని శ్రీ వెంగళరెడ్డి సూచించారు.

ఇకనుంచి అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషన్ ఇచ్చేసహాయం 90 శాతం నుంచి 75 శాతానికి తగ్గిపోగలదని ఆయన హెచ్చరించారు.

ప్రస్తుతం కొనసాగుతున్న ఎత్తకాలు మరో మూడేళ్ళలో పూర్తి అవుతాయని శ్రీ వెంగళరెడ్డి చెప్పారు.

సెంట్రల్ బ్యాంకు 1968-69లో మొత్తం 20 కోట్ల రూపాయలను ఇచ్చుపెడుతుందని, అందులో 13 కోట్లు సాధారణ బుణాల క్రింద, మిగిలినది ప్రత్యేక పథకాల క్రింద కేటాయిస్తుందని ఆయన వివరించారు.

దేశంలోగల 17 బ్యాంకులకు అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషన్ ఇచ్చిన గ్రాంటులలో ఆంధ్రప్రదేశ్‌కు సగం లభించిందని, శ్రీ వెంగళరెడ్డి చెబుతూ రాష్ట్రంలో జరుగుతున్న కృషిపట్ల కార్పొరేషన్ హర్షం ప్రకటించినట్టు ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుత సంవత్సరంలో కృషిని శ్రీ వెంగళరెడ్డి సమీక్షించారు.

కేటాయించిన సంవత్సరం బ్యాంకు 10 కోట్ల 18 లక్షలు అప్పులు ఇవ్వగా ఈ ఏడాది 11 కోట్ల 93 లక్షలు ఇచ్చు పెట్టిందని ఆయన పేర్కొన్నారు.

భూమి తనఖా బ్యాంకులలో సహకార శాఖకు చెందిన కార్యదర్శులు స్థానే సెంట్రల్ బ్యాంకు శిక్షణ ఇచ్చిన వారిని నియమించవలసిందని శ్రీ వెంగళరెడ్డి బ్యాంకు ప్రతినిధులకు సలహా ఇచ్చారు.

అప్పులు పొందిన వారు విధులను సక్రమంగా వినియోగిస్తున్నది, లేనిది వి. డి. వోలు, వారి సిబ్బంది ద్వారా ప్రభుత్వం పర్యవేక్షించాలని శ్రీ వెంగళరెడ్డి సూచించారు.

స్వర్గీయ దత్తాత్రేయులు

ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్రభూమి తనఖా బ్యాంకు పూర్వపు సెక్రటరి స్వర్గీయ మోటర్ల దత్తాత్రేయులును ఈ సభలో ఎలుపుకు కొనియాడారు.

సహకారోద్యమ వ్యాప్తికి దీక్షవహించిన సేవాపరిత గల శ్రీ దత్తాత్రేయులు లేని లోటు తీరేది కాదని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ దత్తాత్రేయులు వివిధ బ్యాంకుల నుంచి ఆవారమైన సహాయ నిధులను సేకరించడానికి కారకులని ముఖ్యమంత్రి, సహకార మంత్రి అన్నారు.

తొలుత శ్రీ వెంగళరెడ్డి స్వాగత పత్రం సమర్పిస్తూ అందులో శ్రీ దత్తాత్రేయులు సహకారోద్యమానికి చేసిన సేవలను కొనియాడారు.

శ్రీ దత్తాత్రేయులను సంస్మరిస్తూ సభలో నిముషం సేపు మౌనం పాటించారు.

లఘు పరిశ్రమలకు ఆర్థిక సహాయం హెచ్చింపు

ఈ ఏడాది రు.70 కోట్ల మేరకు వుండగలదని రాజ్యసభలో మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 23—

లఘు పరిశ్రమల రంగానికి ప్రస్తుత సంవత్సరంలో ఆర్థిక సహాయం రు 70 కోట్ల మేరకు హెచ్చించే అవకాశముస్నట్టు కేంద్ర పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడు రాజ్యసభలో వెల్లడించారు.

లఘు పరిశ్రమలకు పరవతి అవసరాలను తీర్చడానికి ప్రత్యేకంగా ఒక "పెట్టుబడి సంస్థ"ను నెలకొల్పే సమస్యను ప్రస్తుతానికి వాయిదా వేసినట్టు శ్రీ ఎ. జి కులకర్ణి కి మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ తెలిపారు

బ్యాంకులపై సామాజిక అజమాయిషీకి సంబంధించిన కొత్త విధానం మేరకు లఘు పరిశ్రమల న్యాయయుతమైన అవసరాలను బ్యాంకులు తీర్చడానికి కృషి చేస్తున్న దృష్ట్యా ఈ నిర్ణయం గైకొన్నట్టు ఆయన చెప్పారు.



"ఒరే బొండూ! భారత-చంద్రలోక మైత్రీ సంఘం ఒకటి పెడదామా? మనం పెద్దవాళ్ళమయ్యేసరికి చంద్ర లోకం పెళ్ళాచ్చే ఛాన్సు తగలచ్చు"

విదేశాలకు వెడుతున్న ప్రతినిధివర్గం పేర్లు

మంత్రి బయటపెట్టనందుకు రాజ్యసభ సభ్యుల తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబర్ 23— విదేశీ పర్యటకం భారతీయ మండలి అధ్యక్షుడు అయిదు దేశాలలో పర్యటించేనిమిత్తం ప్రభుత్వం విదేశీ మారక ద్రవ్యం పొందిన అరుగురు సభ్యుల ప్రతినిధివర్గం పేర్లు బయట పెట్టనందుకు రాజ్యసభలో నేడు పెక్కుమంది కాంగ్రెస్ ప్రతిపక్షాల సభ్యులు వాణిజ్య మంత్రిని తీవ్రంగా విమర్శించారు.

అంతకుముందు శ్రీ ఎం. పి. భార్గవ ప్రశ్నకు వాణిజ్య శాఖ డిప్యూటీ మంత్రి మహమ్మద్ షఫీఖురేషీ సమాధానం చెబుతూ పశ్చిమజర్మనీ, ఆస్ట్రియా, బ్రిటన్, రుమేనియా, యుగోస్లావియాలలో పర్యటించే నిమిత్తం విదేశీ పర్యటకం భారతీయ మండలి ప్రతినిధివర్గం వారికి ప్రభుత్వం విదేశీ మారకద్రవ్యం విడుదల చేసినట్టు చెప్పాడం చాడు.

మండలి నుంచి వచ్చిన సమాచారాన్ని బట్టి ప్రతినిధివర్గం పర్యటన వాయిదా పడినట్టు తెలుస్తున్నదని ఆయన తెలిపారు.

ప్రతిని వర్గం సభ్యుల పేరు తెలియచేయాలని కాంగ్రెసు సభ్యులు శ్రీయుతులు భార్గవ, తుంబదిశేఖరి ఎ. జి. కుల్కర్ణి అడిగారు ఈ విషయంపై తనదగ్గర తగిన సమాచారం లేదని మంత్రి చెప్పారు. ఎగుమతుల పెంపుదలకు కృషిచేసే నిమిత్తం విదేశాలకు వెడుతున్న ప్రతినిధివర్గానికి వాణిజ్యశాఖకు వారి పేర్లు తెలియకుండా ప్రభుత్వం విదేశీమారక ద్రవ్యం ఎలా కుదిరి చేసినదని సభ్యులు ప్రశ్నించారు.

ప్రతినిధివర్గం పేరుఇవ్వమని మంత్రికి ఆదేశించవలసిందిగా సభాధ్యక్షుని శ్రీదహ్యాభాయి పటేల్ (సంతంత్ర) రాజ్‌నారాయణ్ (ఎస్ ఎస్ పి) కోరారు.

పేర్లు చెప్పడానికి మంత్రి తిరస్కరించిన అంశంలో ఏదో దాచినట్టు భావించవలసి వస్తుందని శ్రీ రాజ్‌నారాయణ్ అన్నారు.

ఇటీవల ఇక్కడి అకౌంటెంట్ జనరల్ ఆఫీసు కార్యాలయంవద్దజరిగిన ఘరావ్ సందర్భంలో మోటబడిన కనుల నవ్వటిని ఇవ్వనహరించే అనుమతి ఇవ్వవలసిన [illegible] ఎయిర్ ఇండియా [illegible] ఇవ్వాలని [illegible] సభ్యుడు [illegible] మేజస్ట్రేట్ త్రోసిపుచ్చడం.

1968 డిసెంబర్ 24 మంగళవారం
శ్రీ శోభకనామ సంవత్సర పుష్య శుద్ధ పంచమి
పంచమి: ఉ॥ 8–31 శతభిషం: తె॥ 4–09
వర్జ్యం: సా॥ 11–40 నుంచి 1–13 వరకు

•

1968 డిసెంబర్ 25 బుధవారం
శ్రీ శోభకనామ సంవత్సర పుష్య శుద్ధ షష్ఠి
షష్ఠి: ఉ॥ 7–38 పూర్వాభాద్ర: తె॥ 4–29
వర్జ్యం: సా॥ 10–38 నుంచి 12–15 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

రారెవాలా రాజీనామా

కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా ఇచ్చిన శ్రీ జ్ఞాన్ సింగ్ రారెవాలాను ఒకందుకు అభినందించాలి కాంగ్రెసులోనే వుండి దానికి ఎసరుపెట్టకుండా, నిజాయితీతో ఆయన బయటకు వెళ్ళిపోయాడు.

ఎందరు ఇలా చేస్తున్నారు? కాంగ్రెసు స్థానిక నాయకత్వంతోనో, అగ్రనాయకత్వంతోనో అసంతృప్తి చెందినవారు, వ్యక్తిగత స్పర్ధలు కలవారు ఎందరో ధైర్యంగా పార్టీని విడిచిపెట్టలేక, సంస్థలోనే వుండి, చాటుమాటున గోతులు త్రవ్వడం అన్ని రాష్ట్రాలలోను పరిపాటే ఒక నమస్కారం పెట్టి బయటకు వెళ్ళిపోయేవారి కంటె ఇట్టివారి వల్లనే సంస్థ అనేక విధాలుగా బలహీనపడుతున్నది ఇందుకు విరుద్ధంగా శ్రీ రారెవాలా కాంగ్రెసు నుంచి నిష్క్రమించడం మెచ్చదగిందే.

ఆయన నిష్క్రమణవల్ల పంజాబులో కాంగ్రెసు బలహీనపడవచ్చు. ఆయన పలుకుబడిగల నాయకుడే. రద్దు అయిపోయిన పంజాబు శాసనసభలో కాంగ్రెసు పార్టీకి ఆయన నాయకుడు. ఆయనతోపాటు ఆ శాసన సభ డిప్యూటి స్పీకరుగా పనిచేసిన శ్రీ బలదేవ్ సింగ్ కూడా రాజీనామా చేశారు. ఇంకా వారిద్దరి అనుయాయులు మరికొందరు కూడా నిష్క్రమించవచ్చు వీరు అకాలీదళ్‌లో చేరినా, లేక స్వతంత్రులుగా నిలబడినా, మరొక కాంగ్రెసేతర పక్షం తరపున పోటీచేసినా వచ్చే మధ్యంతరం ఎన్నికలలో కాంగ్రెసుకు కొంతవరకు దెబ్బ తగలవచ్చు.

ఈ ప్రమాదం వున్నప్పటికి కాంగ్రెసు అగ్రనాయకత్వం శ్రీ రారెవాలా ప్రభృతులపట్ల దృఢంగా వ్యవహరించడంలో మంచిపనే చేసింది. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప "పోతే పోనివ్వండి" అని వారి నుద్దేశించి అనడం సముచితమే

ఈనాటి కాంగ్రెసు ఒకనాటి కాంగ్రెసు కాదు అవకాశవాదు లెందరికో చోటిచ్చి అది తనను తనే బలహీనపరచుకున్నది కాంగ్రెసును ఈనాడు అంటిపెట్టుకున్నవారిలో ఎందరో అది అధికారంలో వున్న పార్టీ, లేదా అధికారంలోనికి రాగల అవకాశం వున్న పార్టీ కనుకనే అంటిపెట్టుకునివున్న విషయం బహిరంగ రహస్యమే కాంగ్రెసుతో సిద్ధాంత సంబంధమైన అనుబంధమేదీ వీరికి లేదు మంత్రిపదవి కావాలి, లేదా మరొక ఉన్నత పదవి కావాలి; శాసన సభ్యత్వం కావాలి; లేదా సంస్థలో మరొక పదవి కావాలి ఏదోవిధంగా సంస్థనుంచి తమకు ప్రతిఫలం గిట్టాలి అంతవరకే కాంగ్రెసు సభ్యత్వం. ప్రతిఫలం లభించనప్పుడు కాంగ్రెసుకొక నమస్కారం. ఆ సంస్థ నుంచి తమకు లభ్ధి వున్నంత కాలం దాన్ని మించిన సంస్థ, దాని సిద్ధాంతాలను మించిన సిద్ధాంతాలు లేవు లభ్ధి రాదని తెలియగానే అంత అవినీతి పూరిత సంస్థ, అంత పనికిమాలిన సిద్ధాంతాలు మరి వుండవు

ఈ అవకాశవాదం ఎన్నిచోట్ల ఇటీవల ప్రత్యక్షం కాలేదు? కడచిన జనరల్ ఎన్నికల తర్వాత ఎన్ని రాష్ట్రాలలో కాంగ్రెసు శాసన సభ్యులు తమకు మంత్రిపదవులు దొరకలేదని పార్టీ నుంచి పార్టీకి మారలేదు? ఎన్ని ప్రభుత్వాలను పడగొట్టలేదు? మిగిలిన పార్టీలలో కంటె ఈ అవకాశవాదం కాంగ్రెసులోనే కొంత ఎక్కువగా కనిపిస్తున్నమాట కూడా నిజమే

ఇందుకు ఇటీవలి ఉదాహరణలు హరియానా, పంజాబులలో కూడా కనిపిస్తున్నాయి శ్రీ బన్సీలాల్ మంత్రివర్గాన్ని పడగొట్టడానికి శ్రీ భగవత్‌దయాళ్ శర్మ నాయకత్వాన కొందరు శాసనసభ్యులు పార్టీ నుంచి చీలిపోయారు మధ్యంతరం ఎన్నికలలో తనవారికి కాంగ్రెసు టిక్కెట్లు ఇవ్వలేదని ఆగ్రహించి శ్రీ రారెవాలా నిష్క్రమించారు. కడచిన అయిదేళ్ళలో ఆయన కాంగ్రెసు నుంచి వెళ్ళిపోవడం ఇది రెండవసారి.

ఇట్టివారు వెళ్ళిపోయినందుకు విచారపడనవసరం లేదు. కాంగ్రెసు బలహీనం కావచ్చు. మధ్యంతరం ఎన్నికలలో దాని విజయావకాశాలు సన్నగిలవచ్చు. అది జరిగితే కొంప మునిగిపోయేదేమీ లేదు. అవకాశవాదుల నిష్క్రమణవల్ల సంస్థ బలపడితే చాలదా? ప్రతిపక్ష స్థానంలో వుండి మాత్రం దేశసేవ చేయడానికి అవకాశం లేదా? ప్రజలలో కాంగ్రెసుపట్ల విశ్వాసాన్ని పెంపొందించడం, తమ నడవడిక విశుద్ధంగా వుండేట్టు చూచుకొనడం ఇవే కాంగ్రెసువాదుల కర్తవ్యాలు; పదవులు కాదు.

న్యాయ నిర్వహణ

ప్రజలలో న్యాయస్థానాలకు వెళ్ళే మనస్తత్వం ఎక్కువౌతున్నది—న్యాయస్థానాలలో న్యాయ నిర్వహణ ఆలస్యమవుతున్నది.

మొన్న విజయవాడ బార్ అసోసియేషన్ వజ్రోత్సవాలలో ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తి శ్రీ జగన్మోహనరెడ్డి పై రెండు ముఖ్యాంశాలను తమ ప్రసంగంలో పేర్కొన్నారు.

ఒక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఈ విషయాలపై స్వయంగా ఆందోళన వెల్లడించడం గమనించదగింది, ఈ సమస్యల పరిష్కారానికి ఏమి చేయవలెనో ఆలోచించవలసి కూడా వున్నది.

"జస్టిస్ డిలేడ్ ఈజ్ జస్టిస్ డినైడ్"—న్యాయం జరగడంలో ఆలస్యమైతే న్యాయం జరగనట్టే లెక్క అని ఇంగ్లీషులో ఒక లోకోక్తి వున్నది. మన న్యాయస్థానాలలో కేసుల పరిష్కారానికి ఏళ్ళు పూళ్ళు పడుతున్నట్టు చాలకాలంగా ఫిర్యాదు వినవస్తున్నది. ఈ ఫిర్యాదులో నిజం లేకపోలేదని ప్రధాన న్యాయమూర్తి స్వయంగా అన్న మాటలనుబట్టి గ్రహించవచ్చు.

ఆయన ప్రసంగాన్నిబట్టి కోర్టులలో అసంఖ్యాకంగా కేసులు పేరుకుపోతున్నట్టు కూడా తెలుస్తున్నది. న్యాయస్థానాలను, న్యాయమూర్తుల సంఖ్యను ఎంతగా పెంచినా కేసులు పేరుకుపోతూనే వున్నాయి. న్యాయమూర్తులు ఎంత వేగంగా, ఎంత ఎక్కువగా పని చేసినా కేసులు ఆలస్యమవుతూనే వున్నాయి.

దీనికి కారణాలను అన్వేషిస్తూ, ప్రజలలో "లిటిగేషన్" మనస్తత్వం పెరగడం ఒక కారణమని ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు. రాజీపడడానికి వీలున్న సందర్భాలలో కూడా కక్షిదారులు పట్టుదలలకు పోవడం జరుగుతున్నట్టు ఆయన చెప్పారు.

ఇంతేకాక, ప్రభుత్వాలుచేసే శాసనాలు, ఉత్తర్వుల సంఖ్య కూడా ఎక్కువౌతున్నది. ఇవి ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమికస్వత్వాలకు వ్యతిరేకమని భావించినప్పుడెల్లా ప్రజలు న్యాయస్థానాలకు వెళ్లడం జరుగుతున్నది ప్రజల హక్కులకు, ప్రభుత్వాల చర్యలకు వైరుధ్యం వచ్చినప్పుడు న్యాయాన్ని నిర్ణయించే అధికారం న్యాయస్థానాలదే ప్రజలు, ప్రభుత్వాలు—అందరు రాజ్యాంగానికి లోబడవలసినవారే, ఆ రాజ్యాంగం సక్రమంగా అమలుజరిగేట్టు చూసే బాధ్యత న్యాయస్థానాలది. ఇందువల్ల కూడా వాటి కార్యభారం పెరుగుతున్నది.

1966 వరకు ప్రతి సంవత్సరం సగటున రెండువేల రిట్లు వచ్చేవని ప్రధాన న్యాయమూర్తి చెప్పారు. వీటి సంఖ్య 1967లో ఆరు వేలకు పెరిగింది 1968లో కూడా ఇంచుమించు అంతే వుండవచ్చునట దీన్నిబట్టి లిటిగేషన్ ఎంత పెరిగిందో గ్రహించవచ్చు. అంతేకాదు. ఎడతెరిపి లేకుండా వచ్చిపడే కేసుల పరిష్కారంలో ఎంత జాప్యం జరుగుతుందో కూడా ఊహించవచ్చు కేసుల సంఖ్య ఇదే విధంగా పెరుగుతూపోతే న్యాయనిర్వహణ భగ్నమైనా కావచ్చునని ప్రధాన న్యాయమూర్తి హెచ్చరించారు.

ఈ సమస్యను ఎదుర్కొనడానికి తాము గైకొంటున్న చర్యలను ఆయన వివరించారు. మరికొన్ని సూచనలు కూడా ఆయన చేశారు: విచారణ కార్యక్రమం త్వరితంగా పూర్తిచేయడానికి, అప్పీళ్ళ సంఖ్యను పరిమితం చేయడానికి చర్యలు గైకొనాలని ఆయన సూచించారు. ఇందుకు మొత్తం న్యాయవిధానంపైననే సమగ్ర పరిశీలన జరపాలని కూడా ఆయన తెలిపారు దేశంలోని న్యాయవేత్తలు, ప్రభుత్వాలు ఈ సూచనలను జాగ్రత్తగా పరిశీలించి న్యాయనిర్వహణలో జాప్యాన్ని వారించడానికి చేయవలసిన సంస్కరణలను గురించి ఆలోచించడం అవసరం.

హరియానా రాజకీయాలు — కలుషితం కావడానికి కారకు లెవరు?

హరియానాలో ఇటీవల "పెనుతుపాను" వచ్చింది. సమసిపోయింది. కాంగ్రెసు నుంచి పదిహేను మంది శాసన సభ్యులతో పార్టీ ఫిరాయించిన శ్రీ బి. డి. శర్మ సంవత్సరం క్రితం రావు బీరేంద్ర సింగ్ అప్పటి కాంగ్రెసు మంత్రివర్గాన్ని పడగొట్టినట్టే తానుకూడా చేయగలనని ఆశపడ్డాడు. అయితే, అసెంబ్లీ అప్పట్లో సమావేశంలో లేనందున ఆయన ప్రతిపాదన అకాలమైనదని తేలింది. అందువల్ల, పార్టీ ఫిరాయింపుదార్ల నుంచి అయిదుగురిని తిరిగి తనవైపు లాక్కొనడానికి ముఖ్యమంత్రి బన్సీలాల్‌కు అవకాశం లభించింది. ఇంతేకాక, ప్రతిపక్షం నుంచి మరి కొందరిని ఆహ్వానించడానికి కూడా ఆయనకు అవకాశం చిక్కింది. పార్టీ ఫిరాయింపుదార్లు నుంచి అయిదుగురిని తిరిగి తనవైపు లాక్కొనడానికి ముఖ్యమంత్రి బన్సీలాల్‌కు అవకాశం లభించింది. ఇంతేకాక, ప్రతిపక్షం నుంచి మరి కొందరిని ఆహ్వానించడానికి కూడా ఆయనకు అవకాశం చిక్కింది. పార్టీ ఫిరాయింపుదార్లు నుంచి అయిదుగురిని తిరిగి కాంగ్రెసులోకి రావడానికి ముఖ్యమంత్రి బన్సీలాల్‌కు అవకాశం లభించింది. ఇంతేకాక, ప్రతిపక్షం నుంచి మరి కొందరిని ఆహ్వానించడానికి కూడా ఆయనకు అవకాశం చిక్కింది. పార్టీ ఫిరాయింపులూ సర్దుబాటు కాంగ్రెసు వాదులు తిరిగి కాంగ్రెసులకి రావడానికి హరం సుగమంగా వున్నదని దీని అర్థం. ఇందుకు తోడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప స్వయంగా చేసిన మరొక సూచన దోహదంచేసింది. హరియానా మంత్రి వర్గం చిన్నదిగావున్నదని, దాన్ని విస్తరించాలన్న విషయం ఆయనకు అకస్మికంగా తోచినట్టున్నది. అంటే కాంగ్రెసులోకి తిరిగివచ్చిన వారికి మంత్రి పదవులిస్తామని ఆశపెట్టారు. లొగడ రావు బీరేంద్రసింగ్ ఇది చేశారు.

దాని తదువాత ప్రతిపక్షం నుంచి శాసన సభ్యులను త్రిప్పుకొనడానికి ప్రయత్నాలు జరిగాయి. తిరుగుబాటు దారులు తిరిగి కాంగ్రెసులోకి రావడానికి వారిని బుజ్జగించారు. ఆశలుపెట్టారు, ప్రభావపడలేదు గాని, ఈ సందర్భంలో ధనాశ, రకరకాల వాగ్దానాలు కూడా పనిచేశాయని చెప్పబడుతున్నది. తెల్లవారేసరికి అయిదుగురు శాసనసభ్యులు తిరిగి కాంగ్రెసులోకి వచ్చారు. తద్విదంగా ఆ కిందటి రోజునే గవర్నర్ ముందు తన బలాన్ని చూపించిన శ్రీ బి. డి. శర్మ తిరిగి మైనారిటీలో పడ్డాడు.

ఉదయమే మధ్యాహ్న భోజనం

తెల్లవారగనే శ్రీ బన్సీలాల్ సంతోష స్వాంతుడై విలేకరులను తన భవనానికి పిలిపించాడు. ఈ అతి ముఖ్య వార్తను వెల్లడించడానికి! అంతేకాక, ఆ పదవాత తాను చేసిన "విందు"కు కూడా ఆయన అంతకు ముందే చాలా మందిని ఆహ్వానాలు పంపాడు. పరోటాలు. హల్వా వడ్డించారు. ఆయన మధ్యాహ్న భోజన సమయం వరకు ఆగకుండా అత్యుత్సాహంతో ఆ ఉదయమే మధ్యాహ్న భోజనం కూడా ఏర్పాటు చేశాడు. ఇది "లంచ్" కాదు, బ్రేక్‌ఫాస్టు" కాదు. దీన్ని అమెరికన్లు "బ్రంచ్" అంటారు.

శ్రీ రావు బీరేంద్రసింగ్, ప్రతిపక్షంలోని ఆయన సహచరులు శ్రీ బి. డి. శర్మను తమ పక్షానికి నాయకుడుగా ఎన్నుకున్నారు. ఒక్క రోజు అయినా కానివ్వండి, ఆయన నాయకత్వాన వున్న పార్టీ కి మెజారిటీ వుంది, అసెంబ్లీ సమావేశం జరగకపోయింది. కాంగ్రెసు నుంచి పదిహేను మంది శాసన సభ్యులతో పార్టీ ఫిరాయించిన శ్రీ బి. డి. శర్మ సంవత్సరం క్రితం రావు బీరేంద్ర సింగ్ అప్పటి కాంగ్రెసు మంత్రివర్గాన్ని పడగొట్టినట్టే తానుకూడా చేయగలనని ఆశపడ్డాడు. అయితే, అసెంబ్లీ అప్పట్లో సమావేశంలో లేనందున ఆయన ప్రతిపాదన అకాలమైనదని తేలింది. అందువల్ల, పార్టీ ఫిరాయింపుదార్ల నుంచి అయిదుగురిని తిరిగి తనవైపు లాక్కొన

మన భద్రతాదళాలకు దొరికిన చైనా ఆయుధాలు

రాజ్యసభలో మంత్రి శ్రీ భగత్ వెల్లడి

పీకింగ్ తర్ఫీదుపొందిన నాగవిద్రోహుల ముఠాలు తిరిగి రావడాన్ని సమర్థంగా నిరోధించగలమని హామీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 23 —

చైనా నుంచి తిరిగివచ్చిన నాగవిద్రోహుల కోసం గాలిస్తూ డిసెంబర్ రెండవ తేదీన కోహిమాకు పశ్చిమంగా సుమారు పదికిలోమీటర్లలో మొజెమా సమీపానగల ఒక శిబిరంపై దాడిచేసి నప్పుడు భారత భద్రతా దళాలకు పట్టుబడిన ఆయుధాలలో చైనా నిర్మితమైనవి కొన్ని కలవని నేడు రాజ్యసభలో విదేశ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ తెలియజేశారు.

శ్రీ ఎన్. శ్రీరామరెడ్డి, మరికొందరు సభ్యులు లేవనెత్తిన సావధాన తీర్మానానికి సమాధానంగా మంత్రి ఈ ప్రకటన చేశారు.

చైనాలో శిక్షణ పొందిన దాదాపు వెయ్యి మంది నాగవిద్రోహులు ఇంకా చైనాలో వుండడమో, నాగభూమికి తిరిగివస్తూ వుండడమో జరుగుతున్నట్టు నాగభూమి ముఖ్యమంత్రి శ్రీఅంగామీ చేసిన ప్రకటన, ఇటీవల కోహిమా సమీపాన నాగ తిరుగుబాటు దారులనుంచి చైనా ఆయుధాలను వశపరచుకొన్నట్టు వెలువడిన వార్త నిజమో కాదో తెలపాలని సావధాన తీర్మానం కోరింది.

శ్రీ భగత్ తన సమాధానంలో ఇలా చెప్పారు :-

"అజ్ఞాత నాగనాయకుడు మొపు అంగామీ చైనాలో తర్ఫీదు పొందిన నాగ విద్రోహుల ముఠాతో 1968 ఆగస్టు నుంచి బర్మాలో నాగభూమి సరిహద్దులో వున్నట్టు అతడు నాగభూమిలో చొరబడిడానికి అప్పటి నుంచి చేస్తున్న ప్రయత్నాలు విఫలమైనట్టు ప్రభుత్వానికి సమాచారం అందింది.

"అతడు తన ముఠాను చిన్న చిన్న వర్గాలుగా విభజించి, నాగభూమిలో ప్రవేశించడానికి ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తున్నది. మన భద్రతాదళాలకు ఈ పరిణామాలు పూర్తిగా తెలుసు. వారు నాగభూమిలో చొరబడడాన్ని నిరోధించడానికి తగు చర్యలు తీసుకొన్నారు. ఆ చిన్నచిన్న ముఠాలు ఒక వేళ తప్పించుకుని నాగభూమిలో మరల చేరి విద్రోహ కార్యకలాపాలను ప్రారంభిస్తే వాటిని రూపుమాపడానికి మన భద్రతాదళాలు సిద్ధంగా వున్నాయి.

"నాగభూమిలో కాల్పులవిరమణ ఒప్పందాన్ని అతిక్రమించడం గాని, శాంతి భద్రతలకు ముప్పుకలిగించడంగాని జరిగితే దృఢంగా, సమర్థంగా ఎదుర్కొనడానికి భారతప్రభుత్వం, నాగభూమి ప్రభుత్వం కృతనిశ్చయమైవున్నాయి. నాగ విద్రోహులు కాల్పుల విరమణ ఒప్పందం మునుగుకింద సంఘవిద్రోహచర్యలకు, జాతి ప్రతికూల కార్యక్రమాలకు పాల్పడితే మేము ఎన్నటికీ సహింపబోము."

ఉత్తమమైన బాల సాహిత్యాన్ని ముద్రించినందుకు చిల్డ్రిన్స్ బుక్ ట్రస్టువారికి ఢిల్లీలో జరిగిన ఒక ఉత్సవంలో శ్రీమతి వేణులాయ్ చావన్ జాతీయ బహుమతిని ప్రసాదిస్తున్న దృశ్యం

తూర్పు పాకిస్తాన్‌లో నాలుగు మిల్లులు

శత్రువుల ఆస్తిగా ప్రకటిస్తూ పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటన

ఆగర్తలా, డిసెంబర్ 23 — పాకిస్తాన్ ప్రభుత్వ కమ్యూనికేషన్ మంత్రిత్వ శాఖ ప్రకటనద్వారా పాకిస్తాన్‌లోని నాలుగు మిల్లులు, ఒక సినిమాహాలు "శత్రువుల ఆస్తి"గా విర్జయించినట్టు డైలీ పాకిస్తాన్ పత్రికలో ప్రచురితమైన ఒక వార్త వెల్లడిస్తున్నది.

శ్రీ దురా రైస్ ఆయిల్ పోలీ మిల్లు బోగ్రా, శ్రీ మహేశ్వరీ రైస్, ఆయిల్ మిల్లు నవేర్‌పూర్, ఢాకాలోని శ్రీదుర్గామిల్లు శ్రీచండర్‌లోని పిక్చర్ టాకీస్‌లు "శత్రువుల ఆస్తి" గా విర్జయించినట్టు తెలుస్తున్నది.

ఈ మిల్లులు, సినిమాహాలులోని స్థిర చర ఆస్తులు శత్రువుల ఆస్తుల ఎడిషనల్ కస్టోడియన్ ఆధీనంలోనికి వచ్చినట్టు తూర్పు పాకిస్తాన్ శత్రువుల ఆస్తి కేంద్ర బోర్డు ఒక ప్రకటనద్వారా సూచించింది.

గ్రామీణ ప్రాంతాలలో అస్పృశ్యతా నివారణ

కాంగ్రెస్ ప్రధానంగా కృషిచేస్తుందని శ్రీ నిజలింగప్ప వివరణ

మద్రాసు, డిసెంబర్ 23 — ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో అస్పృశ్యతా నివారణకు పరిశుభ్రత పెంపుదలకు తమ పార్టీ ప్రధానంగా కృషి చేస్తుందని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎస్. నిజలింగప్ప నిన్నఇక్కడ పేర్కొన్నారు.

పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన, తమ పార్టీ ఈ రెండు ప్రధాన అంశాలపై తీవ్ర కృషి చేయగలదని పేర్కొన్నారు.

కుటుంబ నియంత్రణ అవశ్యకత గురించి, వ్యవసాయాభివృద్ధి గురించి ప్రజలలో అవగాహన కలిగించగలిగామని కాంగ్రెస్ అధ్యక్షుడు పేర్కొన్నారు.

నాగర్‌కోయిల్ ఉప ఎన్నిక గురించి ప్రస్తావించి ప్రస్తుత పోరాటాన్ని చూడగా శ్రీ కామరాజ్ గెలిచే సూచనలుప్రస్ఫుటంగా వున్నట్టు ఆయన వివరించారు.

శ్రీ నిజలింగప్ప నిన్నమధ్యాహ్నం విమానంలో బొంబాయికి బయలుదేరి వెళ్ళారు.

బసవేశ్వర బోధలు

ఇప్పటికీ అనుసరణీయమైనవేనని కాంగ్రెస్ అధ్యక్షుడు నిజలింగప్ప అభిభాషణ

బొంబాయి, డిసెంబర్ 23 — సాంఘిక అసహనత, అస్పృశ్యతలకు వ్యతిరేకంగా పోరాడి కులరహిత, సమాజంకోసం సత్యాహింసలను బోధించిన 12 వ శతాబ్ది కన్నడ కవయిత శ్రీ బసవేశ్వర బోధలు ఇప్పటికీ అనుసరణీయములేనని, వాటిని దేశమంతా అనుసరించాలని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

బసవ శతజయంతి ఉత్సవాల మైసూరు కమిటీ సహకారంతో మహారాష్ట్ర ప్రదేశ్ బసవ సమితి ఏర్పాటుచేసిన బసవ శతజయంతి వారోత్సవాలను శ్రీ నిజలింగప్ప ప్రారంభించారు.

దక్షిణ బొంబాయిలో ఇందుకోసం ప్రత్యేకంగా మైదానాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా శ్రీ బసవేశ్వరులు, ఆయన సమకాలికుడు హరలయ్యపై పెక్కు గ్రంథాలను ప్రచురిస్తున్నారు.

బసవ, హరలయ్య ప్రబోధాలపై రెండు రోజుల గోష్ఠి కార్యక్రమానికి శ్రీ ఎస్. కె. పాటిల్ రేపు ప్రారంభోత్సవం చేస్తారు. 9వ తేదీన మైసూరు ముఖ్యమంత్రి వీరేంద్రపాటిల్ రెండురోజుల సమాన్ని ప్రారంభిస్తారు.

గుంటూరు, డిసెంబర్ 23— పరిపాలనా ణల సంఘం పనిచేస్తున్న తీరు కేంద్ర మాజీ మంత్రి శ్రీ వి. ం నిన్న విమర్శించారు, పరి ్కరణల సంఘం సక్రమంగా దని ఆయన పేర్కొన్నారు.

భాటిండా జిల్లా కాంగ్రెస్ కమిటీ

రారేవాలా రాజీనామా ఫలితంగా రద్దుపరచినట్టు జోరాసింగ్ ప్రకటన

జెయిటు (పంజాబ్), డిసెంబర్ 23— గ్యాన్‌సింగ్ రారేవాలా కాంగ్రెస్ నుంచి విడిపోయిన అనంతరం పెక్కుమంది కాంగ్రెస్‌వాదులు సంస్థనుంచి రాజీనామా చేసిన కారణంగా భాటిండా జిల్లా కాంగ్రెస్ కమిటీని తాను రద్దుపరచినట్టు జిల్లా కమిటీ అధ్యక్షుడు శ్రీ జోరాసింగ్ నిన్న వెల్లడించారు.

రాజీనామాల కారణంగా మొత్తం జిల్లా కాంగ్రెస్ కమిటీ పతనమైనట్టు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ తేజ్‌సింగ్ పేర్కొన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు పున్న పంజాబ్ కిసాన్ దళ్ అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. భారీవాలా కూడా రాజీనామా చేశారు.

శ్రీయుతులు సంతోఖ్‌రాం, మహాంత్, బసంత్ సింగ్, తంగర్ సింగ్, దేవన్ ఖుంద్ కాటియా ప్రభృతులు కూడా కాంగ్రెస్‌నుంచి రాజీనామా చేశారు.

సబ్ జైలునుంచి ఖైదీ పరారీ

రెండునెలలలో ఇద్దరు ఖైదీలు పారిపోయిన వైనం

విజయవాడ, డిసెంబరు 23— రైల్వే సామానులు దొంగిలింపు కేసులో అరెస్టు చేయబడిన ఒక ఖైదీ స్థానిక సబ్ జైలు నుంచి పరారీ అయ్యాడు.

ఆ ఖైదీ మంగళగిరి వాస్తవ్యుడని, షేక్ సలామని తెలియవచ్చినది. ఈ నెల 19 వ తేదీ సాయంత్రం అయిదుగంటల సమయంలో భోజనాలకై సబ్ జైలు నుంచి బయటకు తీసుకువచ్చారని, భోజనాల అనంతరం లాకప్ చేసే సమయంలో ఆ ఖైదీ పారిపోయినట్టు తెలియ వచ్చింది.

24 గంటల అనంతరం. 20 వ తేదీ సాయంత్రం స్థానిక మూడవ పట్టణం పోలీస్ స్టేషన్‌కు సబ్‌జైలు జయిలర్ పిర్యాదు చేశారు.

ఇటీవలనే ఒక ఖైదీ జైలు నుంచి పారిపోయాడు, ఇది రెండవదిపా.

పట్టణ శాంతిభద్రతల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్. నాగయ్య ఆధ్యక్షతన మూడవ పట్టణ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. రాజమోహనరావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

రాష్ట్ర చతుర్థ ప్రణాళిక పెట్టుబడి తగ్గే సూచన

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 23—

రాష్ట్ర చతుర్థ ప్రణాళికా పెట్టుబడులను 650కోట్ల కంటె కూడా తగ్గించే అవకాశ మున్నట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నే డిక్కడ సూచించారు.

ప్రాథమిక భూమి తనఖా బ్యాంకుల ఏడవ వార్షిక సమావేశాలను ప్రారంభిస్తూ, ముఖ్యమంత్రి చతుర్థ ప్రణాళికకు విధానం నేకరించడం పెద్ద సమస్యగా పరిణమించినదని పేర్కొన్నారు. ప్రణాళిక మొదట అనుకున్న దానికి మూడింట రెండు వంతులకు తగ్గిపోవచ్చునని అయన వెల్లడించారు.

వ్యవసాయ ఆర్థిక సహాయ సంస్థ, ఇతర సంస్థలు అందించే ఆర్థిక సహాయాన్ని సంపూర్ణంగా వినియోగించుకొనాలని ఆయన భూమితనఖా బ్యాంకులను కోరారు. లేనిచో రాష్ట్రం ఆ మేరకు నష్టపోగలదని అయన విశదపరచారు.

నిక్సన్ ప్రభుత్వంలో రక్షణ మంత్రిగా నియమించబడిన మెల్విన్ ఆర్. లైర్డ్

నిక్సన్ ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా నియమితులైన శ్రీ విలియం పి. రాజర్స్

తుపాను బాధిత ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలు

సరిగా నిర్వహించడం లేదని శ్రీ గౌతు లచ్చన్న ఆరోపణ

సోంపేట, డిసెంబర్ 23— శ్రీకాకుళం జిల్లాలో ఇటీవల తుపాను ఫలితంగా దెబ్బతిన్న ప్రాంతాలలో సహాయ కార్యక్రమాల నిర్వహణను పరిశీలించే నిమిత్తం శ్రీరాంపురం, కత్తివరం, ఛాదుపురి, సుకరాంపురం, చికిలిగిరం, బంజరి, యువరాజపురం, మందూరు, కిల్లాయి, హంసరలి, మందస మొదలైన గ్రామాలను ఈ నెల 16, 18 తేదీలలో రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకులు, స్వతంత్ర పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షులు శ్రీ గౌతు లచ్చన్న సందర్శించారు.

ఈ ప్రాంతంలో ప్రభుత్వంప్రకటించిన ఆహారధాన్యాలు ఉచిత పంపిణీ హరిజనులు, గిరిజనులకు మాత్రమే జరుగుతున్నదని, తదితర పేదప్రజలైన సాలీలు, రజకులు మొదలైన వారికి అందడం లేదని, ఇళ్లు కూలిపోయిన వారికి ఒక్కొక్కరికి రు. 50 నుంచి 200 రూపాయల చొప్పున ప్రకటించిన నగదు సహాయం కూడా అందరికీ లభించడం లేదని ఎనిమిది వారాలు గడిచినా పునరావాస పథకాలు ఇంతవరకు చేపట్ట లేదని, దాదాపు 70 వేల మంది ప్రజలను పసల నుంచి తొలగించారని అయన తెలియజేశారు.

దుర్భిక్ష ప్రాంతాలలో ప్రభుత్వం వెంటనే నీటి పారుదల పథకాలను ప్రారంభించాలని, ఖాలీదులున్న గ్రామాలన్నిటిని కలుపుతూ రోడ్లు వేయాలని, విద్యాశయలైన వారికి ఉపాధి సౌకర్యం కల్పించాలని శ్రీ లచ్చన్న విజ్ఞప్తిచేశారు.

శ్రీ లచ్చన్న పర్యటన

సోంపేట, డిసెంబరు 23— రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకులు, స్వతంత్ర పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు శ్రీ గౌతు లచ్చన్న ఈ నెల 24 నుంచి 30 వ తేదీ వరకు పెక్కుచోట్ల, పాతపట్నం, హరిశ్చంద్రపురం, నరసన్నపేట, శ్రీకాకుళం, బొబ్బిలి, సాలూరు, పార్వతీపురం మొదలైన నియోజకవర్గాలను సందర్శిస్తారు. జనవరి 6, 8 తేదీలలో జరిగే పబ్లిక్ అకౌంట్సు కమిటీ సమావేశంలో పాల్గొంటారు. 9 వ తేదీన బాపట్ల సందర్శించి మరుసటి రోజు సోంపేటకు తిరిగి వస్తారు.

మాస్కోలో స్టాలిన్ జన్మదినోత్సవం

మాస్కో, డిసెంబర్ 23— జోసఫ్ స్టాలిన్ 89వ జన్మదినోత్సవం సందర్భంలో రెడ్ స్క్వేర్‌లో ఆయన సమాధిపై మొన్న పుష్పగుచ్ఛం వుంచారు.

ఆయన పుట్టినరోజేదిని గురించి సోవియెట్ పత్రికలు అధికారరీత్యా పేర్కొన్నప్పటికీ, వచ్చే ఏడాది ఆయన జన్మదినోత్సవాన్ని పెద్ద అడంబరం లేకుండా జరపవచ్చునని అనుకుంటున్నారు.

రాజకీయ సాహిత్య ప్రచురణ సంస్థ 1969 కి అధికారరీత్యా తయారు చేసిన క్యాలెండర్‌లో డిసెంబర్ 21 స్టాలిన్ జన్మదినం అని పేర్కొంటూ, ఆయన రష్యాకు చేసిన సేవలను గురించి క్లుప్తంగా ప్రచురించింది.

సోవియెట్ యూనియన్ మాజీ ప్రధాని క్రుశ్చెవ్ స్టాలిన్‌ను గర్హించిన తర్వాత ఆయన జన్మదినాన్ని సోవియెట్ ప్రజలు విస్మరించారు.

ఇంటెల్‌సాట్-3 ఉపగ్రహం

కక్ష్యలోకి ప్రవేశపెట్టినారట

కేప్‌కెనడీ, డిసెంబరు 23— ప్రపంచంలో కల్లా శక్తివంతమైన "ఇంటెల్‌సాట్-3 వార్తా సౌకర్యాల ఉపగ్రహాన్ని అమరికొన్నట్టుగా నిన్న అట్లాంటిక్ సముద్రగగన తలంలో ని కక్ష్యలోకి చొప్పించినట్టు ఇక్కడ ప్రకటించబడింది.

భూమికి సమసంబంధంగా యథాతథ స్థితిలో నిలబడే ఈ ఉపగ్రహం మోబారు యంత్రం 27 సెకండ్ల పాటు పని చేసింది.

పైలట్ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులు

జోధపూర్, డిసెంబర్ 23— 112వ పైలట్ కోర్సులో ఉత్తీర్ణులయిన అభ్యర్థులు జరిపిన పెరేడ్‌లో వైమానిక దళం వైస్ చీఫ్ ఎయిర్ మార్షల్ అర్. రాజారాం పదవీస్వీకారం చేశారు.

పైలట్ కోర్సులో ఉత్తీర్ణులయిన వారిలో ఇరాన్, మలేసియాలకు చెందిన నావిక, వైమానిక దళాల కేడెట్లు కూడా వున్నారు.

దేశమంతటా రంజాన్ పండుగ ఉత్సవాలు

పలుపట్టణాలలో వేలాది ముస్లింల ప్రార్థనా సమావేశాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 23— దేశంలో ముస్లింలు అందరు నిన్న ఈద్-ఉల్-ఫితర్ వైభవంగా జరుపుకున్నారు.

ఢిల్లీలో వేలాది ప్రజలు వివిధ మసీదుల వద్ద ప్రార్థనలు జరిపారు. కొన్ని దశాబ్దాల క్రింతం బోధనా కేంద్రంగా తాను స్థాపించిన జమిదిమిలియా వద్ద డాక్టర్ జాకీర్ హుస్సేన్ ప్రార్థన జరిపారు, ఆయనతో ఉపరాష్ట్రపతి, మంత్రులు, రాయబారులు ప్రముఖ పౌరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

జమ్మూ-కాశ్మీర్‌లో నిముస్లింలు ప్రార్థనలు జరిపారు. శ్రీనగర్‌లోని ఈద్‌గాహ వద్ద ప్రార్థనలు జరిపిన వారిలో షేక్ అబ్దుల్లా, మీర్ వాయిజ్ ఫరూక్ వున్నారు. శ్రీనగర్‌లో ప్రధాన వీధులను సుందరంగా అలంకరించారు.

జమ్మూలోని వేలాది ముస్లింలతోపాటు ముఖ్యమంత్రి సాదిక్, అచుత మంత్రివర్గ సహచరులు ప్రార్థనలు జరిపారు.

బొంబాయిలో లక్షల కొలది ముస్లింలు ఈద్ పండుగను జరుపుకున్నారు. ఆజాద్ మైదానంపద్ద మౌలానా తరిఉల్బాస్ సాహెబ్ నాయకత్వాన అసంఖ్యాక ముస్లింలు ప్రార్థనలు జరిపారు. వీరిలో మహారాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ రఫీక్ జకారియా టి. పి. సి. సి. అధ్యక్షులు శ్రీ కె. హఫీజ్‌కా కూడా వున్నారు.

వారణాసిలో లక్షమంది, కలకత్తాలో 60 వేల మంది ముస్లింలు ప్రార్థనలు జరిపారు.

కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమే

రంజాన్ సందర్భంగా జరిపిన సభలో రాయపూర్ ముస్లింల తీర్మానం

రాయపూర్, డిసెంబర్ 23— రంజాన్ పండుగ సందర్భంగా ఇక్కడ జరిగిన బ్రహ్మాండమైన ముస్లింల సమావేశంలో కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమేనని, కాశ్మీర్ ఇండియా భూభాగాల స్వాతంత్ర్య పరిరక్షణకు ఎట్టి త్యాగం చేయడానికయినా, భారతీయ ముస్లింలు సిద్ధంగావున్నారని పేర్కొంటూ ఒక తీర్మానం చేశారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన మౌలానా ఫరూద్ అలీ ఫరూక్ తాష్కెంట్ ఒప్పందాన్ని ఉల్లంఘించి ఇండియా వ్యతిరేక ప్రచారం చేస్తున్న పాకిస్తాన్ నాయకులను నిరసించారు.

నాస్తికవాద దేశమైన చైనాతో పాకిస్తాన్ స్నేహం చేయడాన్ని కూడా ఆయన విమర్శించారు.

"సమస్యలను ఎదుర్కొనండి"

మీర్జా అఫ్‌జల్ బేగ్ ఈద్ పండుగ సందేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 23— "నిరోధాలకు స్వస్తి" చెప్పాలని, ఎదురవుతూన్న సమస్యలను మొక్కవోని ధైర్యంతో ఎదుర్కొనాలి అని కాశ్మీర్ ప్లెబిసైట్ ఫ్రంట్ ప్రధాన నాయకుడు మీర్జా మహమ్మద్ అఫ్‌జల్ బేగ్ ఈద్ పండుగ సందర్భంలో ఇచ్చగాహాలో సమావిష్టులైనవారి వుద్దేశించి అన్నారు.

అయితే ఆ "ఎదురవుతున్న సమస్యలు ఏమిటో మాత్రం ఆయన పేర్కొనలేదు.

షేక్ అబ్దుల్లాకు కుడిభుజం వంటి అఫజల్‌బేగ్, తానిచ్చిన పిలుపు మొత్తం భారత ప్రజలకోలేక దేశంలోని మహమ్మదీయులకో మాత్రం స్పష్టీకరించలేదు.

మద్రాసులో

మద్రాసు, డిసెంబర్ 23—ట్రిప్లికేన్‌లో వున్న పెద్ద మసీదులోను, నగరంలోని ఇతర మసీదులలోను మహమ్మదీయులు నిన్న ఈద్ ప్రార్థనలు చేశారు.

ట్రిప్లికేన్‌లోని మసీదులో ప్రార్థనలు జరిపినవారిలో అర్కాట్ ప్రిన్స్ కూడా వున్నారు.

ప్లెబిసైట్ ఫ్రంట్‌లో చిక్కులు

నిజంకాదని షేక్ అబ్దుల్లా

శ్రీనగర్, డిసెంబర్ 23— కాశ్మీర్ సదస్సు అనంతరం ప్లెబిసైట్ ఫ్రంట్ చిక్కులలో పడినదని అనడం నిజం కాదని షేక్ అబ్దుల్లా విపరించారు.

ఆ విధంగా భావించినవారు అదొకదిశగా గతులో వున్నవారేనని అయన అన్నారు. ప్లెబిసైట్ ఫ్రంట్ ఎప్పటివలె బలవత్తరంగా పనిచేస్తున్నదని అయన చెప్పారు.

ఈద్‌గాహవద్ద ప్రార్థనల నిమిత్తం ఏర్పాటయిన సభలో ప్రసంగిస్తూ అయన ఈ విషయం చెప్పారు.

కేంద్ర, రాష్ట్ర స్థాయిలోని నాయకులు 1953 నుంచి తనకు వ్యతిరేక ప్రచారం చేస్తున్నారని శ్రీ అబ్దుల్లా అన్నారు. ఇది కూడా ఆ ప్రచారంలో ఒక భాగం మాత్రమే నని అయన వెల్లడించారు.

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులపట్ల దమన నీతిని అవలంబిస్తున్నదని. ఇది ఇలాగే కొనసాగినపక్షంలో విద్యార్థులు కాంతియుత విధానాలకు స్వస్తి చెప్పవలసి వస్తుందని షేక్ అబ్దుల్లా హెచ్చరించారు.

దేశంలో పంచదార ఉత్పత్తిలో తగ్గుదల

కలకత్తా, డిసెంబరు 23—కడచిన సంవత్సరం నవంబరు నెలలో దేశంలో లక్ష 80 వేల మెట్రిక్ టన్నుల పంచదార ఉత్పత్తి కాగా ఈ ఏడు అదే కాలంలో లక్ష 53 వేల టన్నులు ఉత్పత్తి అయినట్టు నిన్న ఇక్కడ అధికారికంగా తెలిసింది.

1968-69వ సంవత్సరపు సీజను మొదటి రెండు నెలలలోను లక్ష 96 వేల టన్నులు ఉత్పత్తి అయిందని. కడచిన సంవత్సరం సీజనులో రెండు లక్షల తొమిదివేల టన్నులు ఉత్పత్తి అయిందని తెలిసింది.

దేశంలో వినియోగం కోసంగత సంవత్సరం డిసెంబరు నెలలో లక్ష 24 వేల టన్నులు విడుదల అయింది. ఎగుమతులు ఏమీ కాలేదు. ఈ సంవత్సరం దేశంలో వినియోగం కోసం లక్ష 74వేల టన్నుల పంచదార విడుదల అయింది, ఈ ఏడు ఎగుమతులు లేవు.

ఈ ఏడాది సీజనులోని మొదటి రెండు నెలలలోను దేశీయ అవసరాలకు 3 లక్షల 59 వేల టన్నులు, ఎగుమతులకు 5 వేల టన్నులు విడుదలకాగా కడచిన సంవత్సరం సీజను మొదటి రెండు నెలలలో దేశీయ అవసరాలకు 3 లక్షల 64 వేల టన్నులు, ఎగుమతులకు 35 వేల టన్నులు ఫ్యాక్టరీలనుంచి విడుదల అయినాయి.

ఈ సంవత్సరం నవంబరు 30 వ తేదీ నాటికి వున్న నిల్వలు 2 లక్షల 77 వేల టన్నులు కాగా క్రితం సంవత్సరం సంబంధిత నెలలో 3 లక్షల 33 వేల టన్నులు నిల్వ ఉంది.

పూనాలో కోడి మాంసం ఫ్యాక్టరీ

పూనా, డిసెంబర్ 23— దేశంమొత్తం మీద పెద్దదయిన ప్రభుత్వ కోడిమాంసం ఫ్యాక్టరీకిమహారాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి శ్రీ పి. కె. సావంత్ నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

ఈ ఫ్యాక్టరీ పరిశుభ్రమైన పరిస్థితులలో గంటకు వేయి కోళ్ళ మాంసం తయారు చేయగలదు. కోళ్ళను మొదట విద్యుద్ఘాతం ద్వారా స్పృహ తప్పిస్తారు.

పెద్ద నగరాలలో ఇటువంటి ఫ్యాక్టరీలు నెలకొల్పవలసిన అవసరం చాలా రోజుల నుంచి వున్నది, ఈ ఫ్యాక్టరీ స్థాపనతో బొంబాయి వంటి నగరాలలోని అవసరాలు తీరగలవని శ్రీ సావంత్ పేర్కొన్నారు.

తాము పెంచే కోళ్ళకు అన్ని విధాలుగిరాకి పెరిగి గిట్టుబాటు ధరలను పొందడానికి రైతులకు కూడా మంచి అవకాశం ఏర్పడుతుంది. కోళ్ళ ఆహారం ఫ్యాక్టరీని కూడా ప్రభుత్వం స్థాపించబూనుచున్నది. బహుశా ఈ కార్యక్రమం వచ్చే జూన్ నాటికి పూర్తి కావచ్చు అని మంత్రి పేర్కొన్నారు.

కోడి మాంసం చిల్లరధర ఏ పరిస్థితులలోను కిలో ఎనిమిది రూపాయలకు మించరాదని నిర్ణయించారు.

దేశంలో ప్రబలిన చట్ట ధిక్కార ధోరణులు

అఖిల భారత వార్తాపత్రికల సంపాదకుల మహాసభ ఆందోళన

బెంగుళూరు, డిసెంబరు 23— దేశంలో చట్ట వ్యతిరేకత, శాంతిభద్రతల ధోరణులు పెచ్చుమీరగడం పట్ల అఖిలభారత వార్తా పత్రికల సంపాదకుల మహాసభ నిన్న ఆందోళన వెలిబుచ్చింది.

దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై కూలంకషంగా చర్చ జరిగిన పిదప ఈమేరకు ఒక తీర్మానాన్ని ఆమోదించారు. దేశంలోని అన్నిప్రాంతాలనుంచి పందమందికిపైగా పత్రికా సంపాదకులు ఈ మహాసభకు హాజరయ్యారు. శ్రీ డి. ఆర్. మంకేకర్ అధ్యక్షత వహించారు.

పందయేళ్ల పూర్తి చేసుకొన్న అమృత బజార్ పత్రిక (కలకత్తా, మెయిల్ (మద్రాసు) లను అభినందిస్తూ మరి రెండు తీర్మానాలను కూడా సభ ఆమోదించింది.

మధ్యాహ్నం జరిగిన సమావేశంలో ప్రెస్ కౌన్సిల్ ఛైర్మన్ జస్టిస్ రాజగోపాల అయ్యంగార్ ప్రసంగించారు, కేంద్ర సమాచార మంత్రి శ్రీ కె. కె. షా కూడా హాజరయ్యారు.

బెంగుళూరు, డిసెంబరు 22— విదేశ సాంకేతిక విషయాలపై దేశం ఏయే రంగాలలో ఆధారపడుతున్నదో తెలుసుకొనే నిమిత్తం ఒకసంస్థను ఏర్పరచవలసి ఉన్నదని ఆయన అభిప్రాయపడినట్టు తెలుస్తున్నది. ఈ విషయమై కేంద్ర సమాచార మంత్రి శ్రీ వి. కె. ఆర్. వి. రావు నేడు సూచించారు.

టెండరు నోటీసు

సైనికాధికారులచే ప్రకటించబడిన అవసరపు వివిధ రకాల ఎమ్. టి. స్పేర్సు, ఎక్స్-సి. ఒ. డి. డ్రేహ్రా సైడింగ్ తొలగింపు మరియు కొనుగోలు నిమిత్తం టెండర్లు కోరబడుతున్నవి.

టెండరు నెం. డి. జి. ఎస్. అండ్ డి/ఎస్ వి హెచ్/ఎమ్. టి. స్పేర్సు/ఎ డి వి/68, 22-1-1969.

వ.నెం.	స్టోర్సు వివరములు	మొత్తం
1.	షాఫ్ట్ అస్సి. స్టీరింగ్ నమూనాలు : 8421,40,41,43,44,48	1547 నెం.
2.	హౌసింగ్ అస్సి. స్టీరింగ్ కాలం నమూనాలు : 8421	569 నెం.
3.	ఏక్సిల్ అస్సి. హబ్స్ మరియు డ్రమ్స్‌లోగల ఫ్రంట్ నమూనాలు: 1543, 1542.	60 నెం.
4.	షాఫ్ట్ రియర్ అక్సిల్ ఫ్రంట్ నమూనాలు : 8421	2689 నెం.
5.	గేర్ స్టీరింగ్ అస్సి నమూనాలు : సి. 291 Q.R.	1932 నెం.
6.	గేర్ మెయిన్ డ్రైవ్ నమూనాలు : సి-291 డబ్ల్యుక్యూ. సి-290 క్యు. సి-298 క్యు. సి-291 క్యు	8526 నెం.
7.	షాఫ్ట్ ఆర్. ఆర్. యాక్సిల్ నమూనాలు : డబ్ల్యు ఓ టి-6	679 నెం.
8.	హౌసింగ్ ఆర్ ఆర్ ఏక్సిల్ ఆర్. హెచ్. నమూనాలు: సి ఓ ఎల్ 9 టి. సి ఎల్ ఓ 1 డబ్ల్యు. 118 టి, సి-218 టి.ఎఫ్	830 నెం.
9.	ఏక్సిల్ అస్సి ఫ్రంట్ నమూనాలు: 8445	290 నెం.
10.	రియర్ ఏక్సిల్ అస్సి నమూనాలు : టి 11049	202 నెం.

టెండర్లు, సప్లయిలు మరియు, డిస్పోజల్సు డైరెక్టర్ జనరల్, డిస్పోజల్సు విభాగం, ఇకనామిక్ సెక్షన్, జీవనకార భవనం, పార్లమెంటు స్ట్రీట్, న్యూఢిల్లీ-1 కు ది. 23.1.1969 తేదీ ఉదయం 10 గం. లకు చేరునట్లు పంపవలెను. ఈ టెండర్లు అదేరోజు ఉదయం గం. 11 లకు బహిరంగముగా తెరువబడును.

5 శాతం టెండరు విలువగల వివరమైన నగదు, మరియు 5 శాతం టెండరు విలువగల సెక్యూరిటీ డిపాజిట్టు, ఈ రెండు డిపాజిట్లు-ఎట్-కాల్ రసీదులను ప్రతి టెండరులో తప్పక జతపరచి పంపవలెను. ఈ డిపాజిట్-ఎట్-కాల్ రసీదులు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏ శాఖపైన డైరెక్టర్ జనరల్, సప్లయిలు మరియు డిస్పోజల్సు, న్యూఢిల్లీ వారిపేర పొందవచ్చును.

విదేశాలలో డిపాజిట్టు చేసినట్లయితే, డైరెక్టర్ జనరల్, ఇండియన్ సప్లయి మిషన్, లండన్ (ఇంగ్లండ్‌లోని డిపాజిట్టు నిమిత్తం), డైరెక్టర్, ఐ. ఎస్. ఎమ్. వాషింగ్టన్, (అమెరికాలోని డిపాజిట్టు నిమిత్తం) మరియు తనికీ డైరక్టర్, టోకియో (జపానులోని డిపాజిట్టు నిమిత్తం) ఆఫ్రికా. ఆసియా దేశాలకు సంబంధించి, వారిపేర మరియువారి అధికారం పొందబడిన రూపములలో టెండరు రుసుమును సదరు దేశాలలోవున్న సదరు ఇండియన్ మిషన్‌లకు చెల్లించవలెను. టెండ

చిన్నతరహా పరిశ్రమలకు, రైతులకు ఆర్థిక సహాయం

సమకూర్చడానికి బ్యాంకులు కృషి చేయాలని ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 22—

అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడానికి ఎక్కువమంది ప్రజలకు సహాయం సమకూర్చడం ద్వారా ప్రభుత్వం అంచనాలను సఫలం చేయవలసిందిగా బ్యాంకర్లకు ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ నేడు ఉద్బోధించారు.

నేడిక్కడ రాజస్థాన్ బ్యాంకు రజతోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ మురార్జీ పై విధంగా అన్నారు. గత అరు నెలల కాలంలో బ్యాంకుల సామాజిక అజమాయిషీ నిర్వహణ తీరు తెన్నులపట్ల ఆసంతృప్తి చెందడానికి తమకెట్టి కారణం కన్పించడం లేదని, వ్యవసాయదారులకు, చిన్నతరహా పారిశ్రామికులకు సహాయం సమకూర్చే కార్యక్రమాలను బ్యాంకులు మరింతగా విస్తరించాలని ఉప ప్రధాని సూచించారు.

అయితే బ్యాంకర్లు అవినీతి పద్ధతులకు పాల్పడుతున్నట్టు ప్రభుత్వం గమనించిన పక్షంలో సముచితమైన చర్యలను గైకొనడానికి ప్రభుత్వం వెనుకాడబోదని కూడా ఆయన హెచ్చరించారు. తమకు అప్పగించిన కొత్త బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించి, విమర్శకులకు సమాధానం చెప్పడానికి బ్యాంకులకు ఇదే తగిన సమయమని శ్రీ మురార్జీ పేర్కొన్నారు.

బ్యాంకులపై సామాజిక అజమాయిషీని పలువురు విమర్శించారని, మరికొందరు వ్యంగ్య ధోరణిలో మాట్లాడారని, మరికొందరు దానిని జాతీయకరణకు మరొక పేరుగా అభివర్ణించారని ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ చెప్పారు.

బ్యాంకులపై అజమాయిషీని ప్రభుత్వం స్వాధీనం చేసుకొనడంవల్ల సత్ఫలితాలు సిద్ధించలేదనిగాని, లేదా బ్యాంకులను జాతీయం చేయరాదనిగాని తాను చెప్పబోనని శ్రీ మురార్జీ ఉద్ఘాటించారు.

బ్యాంకుల జాతీయకరణ దేశానికి ప్రయోజనకారి కాగల పక్షంలో నెరవేరగా బ్యాంకుల జాతీయకరణను తాము ప్రతిపాదించగలనని, అయితే ప్రస్తుత పరిస్థితులలో బ్యాంకుల జాతీయకరణ జరగరాదని ప్రభుత్వం విశ్వసిస్తున్నదని శ్రీ మురార్జీ దేశాయ్ వివరించారు.

పెద్ద పెద్ద పరిశ్రమలకు మాత్రమే సహాయం సమకూర్చాలన్న పాత విధానాన్ని బ్యాంకులు మార్చుకోవాలని. బ్యాంకులు ప్రస్తుతం గ్రామీణ ప్రజల విశ్వాసాన్ని, వ్యవసాయదారులు, చిన్నతరహా పారిశ్రామిక వేత్తల విశ్వాసాన్ని చూరగొనాలని ఆయన అన్నారు. అట్టి చర్య డిపాజిట్ల పెరుగుదలకు దోహదం చేయగలదని అన్నారు. ఇన్నేళ్లుగా డిపాజిట్ల హెచ్చింపుకు బ్యాంకులు ప్రత్యేకంగా ఎట్టి ప్రయత్నాలు చేయలేదని శ్రీ మురార్జీ అన్నారు.

జైపూర్‌లో ఒక "సంచార బ్యాంకు"ని రాజస్థాన్ బ్యాంకు నిర్వహిస్తున్నందుకు బ్యాంకిని శ్రీ మురార్జీ అభినందించారు.

సభకు అధ్యక్షత వహించిన రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా ప్రసంగిస్తూ, రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిని వివరించారు.

నాలుగవ ప్రణాళిక పెట్టుబడి

వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 22— వచ్చేఅయిదేళ్లలో వారావికి (1969–74) ప్రణాళిక పెట్టుబడి కింద పద్దెనిమిది వేల కోట్లు అవసరమని భారత వాణిజ్య, పరిశ్రమల మండలాల సమాఖ్య సూచించింది. దీని వల్ల సుమారు అయిదుశాతం పెరుగుదలరేటును సాధించవచ్చునని సమాఖ్య వివరించింది.

నాలుగవ ప్రణాళిక సమస్యలపై తన అభిప్రాయాలను గురించి సమాఖ్య నేడు ఒక కరపత్రం ప్రచురించింది.

కేవలం ఒక నిశ్చితమైన పెరుగుదల రేటును దృష్టిలో పెట్టుకోవడం కాకుండా ఆర్థిక పటిష్ఠతను సాధించడానికి అభివృద్ధి సూత్రాలను దృష్టిలో పెట్టుకుని నాలుగవ ప్రణాళికను రూపొందించాలని సమాఖ్య వివరించింది.

ఎగుమతి సుంకాలను తగ్గించాలని కూడా సమాఖ్య కోరింది.

ప్రణాళిక పెట్టుబడి 18 వేల కోట్ల రూపాయలనూ వ్యవసాయానికి (ఇరిగేషన్‌తోసహా) నాలుగువేల కోట్లు, పరిశ్రమలు రు. 6700 కోట్లు, విద్యుత్తుకి, రవాణా, కమ్యూనికేషన్లు రు. 4500 కోట్లు, సాంఘిక సర్వీసులకు రు. 2800 కోట్లు కేటాయించాలని సూచించడం జరిగింది.

హజారీబాగ్ జిల్లా గ్రామాలలో ఏనుగుల స్వైరవిహారం

నలుగురు పిల్లలమృతి: పెక్కు పంటచేలు విధ్వంసం

హజారీబాగ్, డిసెంబర్ 22— హజారీబాగ్ జిల్లా రామ్‌ఘర్ జానాలోని తోబే, కూర్మి ఎందాయతీలకు చెందిన అడవులలో రెండు అడవి ఏనుగుల మందలు తమ స్వైరవిహారంతో ఆ ప్రాంతంలో భీతావహ పరిస్థితిని సృష్టించాయి.

గత ముప్పై రోజులలో ఏనుగుల మందల స్వైర విహారానికి గురై నలుగురు పిల్లలు మరణించారని, పంటలు నాశనమయ్యాయని, రదుచేయబడిన బీహార్ అసెంబ్లీలో సభ్యుడు శ్రీ తారా ప్రసాద్ బస్సీ తెలియజేశారు.

ధాన్యం విత్తేసిన గిడ్డంగులపై కూడా ఏనుగులు దాడులు చేస్తున్నవని భీతావహులైన ఆ రెండు గ్రామాల ప్రజలు తమ ఇండ్ల నుంచి భాళీచేసి సురక్షిత ప్రాంతాలకు చేరుకొంటున్నారని ఆయన తెలిపారు. అనేక గుడిసెలను, ఇండ్లను ఏనుగులు నేలమట్టం చేశాయి.

ఏనుగుల బెడదను నివారించడానికి జిల్లా అధికారులు వెంటనే తగు చర్యలు గైకొనాలని శ్రీ బస్సీ కోరారు.

ఢిల్లీలో ఈద్ ఉత్సవాలు

రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్‌కు పలువురి శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 22— ఢిల్లీలోని ముస్లింలు నేడు ఈద్ ఉత్సవాన్ని వేడుకగా జరుపుకున్నారు.

రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ నేడు జమియా మిలియావద్ద ప్రాతఃకాల ప్రార్థనలు జరుగగా, కేంద్ర పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ ఫఖరుద్దీన్ ఆలీ అహ్మద్ ఈద్గా వద్ద మత సంబంధమైన నమాజ్‌కు నాయకత్వం వహించారు.

తదనంతరం ఉపరాష్ట్రపతి డాక్టర్ వి. వి. గిరి, రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్‌కు శుభాకాంక్షలను తెలిపారు. కేంద్ర మంత్రులు, దౌత్యోద్యోగులు, ఢిల్లీ పురప్రముఖులు డాక్టర్ జాకిర్ హుస్సేన్‌ను శ్రీ అహ్మద్‌ను కలుసుకొని శుభాకాంక్షలను తెలియజేశారు.

బాంబుల స్వాధీనం

24 పరగణాల జిల్లాలో

కలకత్తా, డిసెంబర్ 22— 24 పరగణాల జిల్లాలో కాస్బావద్ద ఒక పురాతన గృహంలో ఏడు పెద్ద బాంబులను, బాంబులు తయారుచేయడానికి వినియోగించే పదార్థాలను నేడుపోలీసులు స్వాధీనపరచుకొన్నారు.

బాంబులు తయారు చేస్తున్న ముగ్గురిని కూడా ఈ సందర్భంలో పోలీసులు అరెస్టు చేశారు.

చంద్రునికి చేరువలో అపోలో-8

కేప్‌కెనెడీ, డిసెంబర్ 22— గగనతలంగుండా చంద్రమండలంవైపు గంటకు 3500 మైళ్ళ వేగంతో ప్రయాణిస్తున్న అపోలో-8 రోదసినౌక నేడు మొత్తం దూరంలో సగానికిపైగా అధిగమించింది. అపోలో-8 నౌకలో అన్ని భాగాలు సక్రమంగానే పనిచేస్తున్నవి. ఎట్టి చిక్కులు లేకుండా రోదసీనౌక నిర్విఘ్నంగా పయనించడం పట్ల రోదసీ యాత్రికులతోపాటు, రోదసీయానం అధికారులు కూడా సంతృప్తి వ్యక్తపరచారు.

చంద్రమండలం ఉపరితలానికి 69 మైళ్ల దూరం పైనవున్న కక్ష్యలోనికి చేరుకొనడానికి అతివేగంతో పయనిస్తున్న రోదసీ యాత్రికులు ఫ్రాంక్ బోర్మన్, జేమ్స్ లొవెల్, విలియం యాండర్స్‌కు, భూమిమీద వున్న కంట్రోలర్లకు మధ్య నేడు కొద్దిసేపు సంభాషణ జరిగింది.

భారతీయ కాలమానం ప్రకారం నేటి తెల్లవారుఝామున 1.36 గంటలకు రోదసీ యాత్రికులు తమ పరిసర దృశ్యాలను టెలివిజన్‌ద్వారా భూమికి ప్రసారం చేయవలసి వుంది.

చంద్రమండలం వైపు అపోలో ప్రయాణం

కేప్‌కెనెడీ, డిసెంబర్ 22— నేటి సాయంత్రం 5–30 గంటలకు (భారతీయ కాలమానం) అపోలో-8 దాదాపు లక్ష మైళ్ళ ప్రయాణం చేసింది. ఇంకా 123337 మైళ్ళు వెళ్ళవలసి వుంది.

ముందుగా నిర్ణయించిన విధంగా అపోలో రోదసి నౌక లోపరహితంగా పని చేస్తున్నదని, అయితే స్వల్పంగా దాని మార్గాన్ని మార్చాలని భావించిన అమెరికా రోదసి పరిశోధన సంస్థ అధికారులు అట్టి సంకల్పాన్ని తరువాత విరమించుకొన్నారని ప్రకటించారు.

ఇట్టి మార్పు రోదసీ నౌక గమనంలో సెకండుకు 0.7 అడుగుల వేగాన్ని తగ్గించి వుండేది.

రోదసీ యాత్రికుల క్యాబిన్‌లో "పొగ మంచు" ఏర్పడినట్టు వారు తెలిపారు. రోదసి నౌకలోని ఒక కిటికీద్వారా విశ్వాంతరాళం చూడడం సాధ్యపడడంలేదని మరొకటి మరికొంత "మసకగా" వుందని, మిగిలిన రెండు బాగానే వున్నాయని నావిగేటర్ విలియం అండర్స్ భూతల కేంద్రానికి తెలిపారు.

60 వేల మైళ్ళఎత్తున రోదసీనౌక వున్నప్పుడు రోదసీ యాత్రికులు నిద్రపోవడానికి ప్రయత్నించారు.

తన సహచరులను ప్రశాంతంగా వుండవలసిందిగా బోర్మన్ విజ్ఞప్తి చేస్తున్నట్టు వినిపించింది. అయితే అయనకు నిద్ర రాలేదు. అందుచేత నిద్రపోవడానికి మాత్రం వేసుకోవలసిందిగా భూతల కేంద్రం నుంచి అనుమతి లభించింది.

చంద్రమండలం చుట్టూ నీలి కాంతి అవరించుకొన్నట్టు కన్పిస్తున్నదని లొవెల్ తెలిపారు.

నీలివలయం

భూమిచుట్టూ వుండే నీలికాంతిపంటిదే చంద్రమండలం చుట్టూ కూడా గోచరిస్తున్నట్టు ఆయన తెలిపారు. "అక్కడ కూడా వాతావరణం వుండవచ్చు" అని కూడా ఆయన ఫక్తుక్తిగా అన్నారు.

రోదసీనౌకలో వున్న దూరదర్శిని ముగ్గురు పరిశోధకులపై పడిన కాంతి పరిశీలనద్వారా ఈ విధమైన భావన కలిగి వుండవచ్చునని కూడా ఆయన వివరించారు.

చంద్రమండలం కక్ష్యలో ప్రవేశించే సందర్భంలోను, తిరిగి ఆ కక్ష్య నుంచి భూతలానికి వచ్చే సమయంలోను ఏదైనా యంత్రలోపం సంభవిస్తే రోదసీ నౌక చంద్రుని ఉపరితలానికి ఢీకొనే ప్రమాదం వుంది, లేదా విశ్వాంతరాళంలో మటుమాయమయ్యే అవకాశం కూడా వుంది.

భూమ్యాకర్షణ మండలాన్ని అధిగమించే సందర్భంలో రోదసి నౌక గంటకు 25000 మైళ్ళ వేగాన్ని చేరింది, ఆ తరువాత దాని వేగం క్రమంగా తగ్గి ఇంజిన్ సహాయం లేకుండా చంద్రుని వైపుకు పయనిస్తున్నది.

వచ్చే మంగళవారం అపోలో రోదసీ నౌక చంద్రుని కక్ష్యలో ప్రవేశిస్తుంది. రేపటికి చంద్రగోళం ఆకర్షణ శక్తిహెచ్చి, రోదసీ నౌక వేగం పెరగవచ్చు. అయితే ప్రధానమైన ఇంజన్‌ను మంగళవారంనాడు మాత్రం ప్రయోగించి చంద్రుని కక్ష్యలో ప్రవేశించడం జరుగుతుంది.

చంద్రునిచుట్టు ఏడు ప్రదక్షిణల అనంతరం భూతలవైపు ప్రయాణం సాగించేందుకు ఈ ఇంజన్స్ ఉపకరిస్తాయి.

మూడవదశ బూటర్న్ రాకెట్ రోదసి నౌకను విశ్వాంతరాళంలో ప్రయోగించిన నిన్న విడిపోయినప్పటికి చంద్రగోళం వైపు ప్రయాణం సాగిస్తున్నది. అపోలో రోదసి నౌకకు 800 మైళ్ళ దూరంలో, 1,200 మైళ్ళ వెనుక వుంది.

అపోలో రోదసినౌక చంద్రునిచుట్టూ రెండుసార్లు పరిభ్రమించిన తరువాత మూడవదశ రాకెట్టుకు, రోదసీ నౌకకు మధ్యదూరం 1800 మైళ్లు వుంటుంది. ఈ రెండు ఢీకొనే ప్రమాదంలేదు.

అపోలో రోదసినౌక అధిపతి ఫ్రాంక్ బోర్మన్, విల్‌అండర్స్‌లకుమాత్రం కొంత పూట పున్నప్పటికి నావిగేటర్ జేమ్స్ లొవెల్ మాత్రం మంచి ఉత్సాహంతో వున్నారు.

24 గంటలుగా నిద్రలేనందుకు లొవెల్, యాండర్స్ నిద్రకు భంగంకలిగించవలదని అదనంగా మరొకనిద్ర పోనివ్వవచ్చునని భూతల కేంద్రం నుంచి బోర్మన్‌కు అదేశాలు వంపారు.

రోదసీ యాత్రికుల ఆరోగ్య పరిస్థితిని తెలిపే పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయి. రోదసీ నౌకలో రేడియో ధార్మిక శక్తికూడా పెరగలేదు.

నేటి ఉదయం మిగ్గురు రోదసీ యాత్రికులు నిద్ర లేవడంతోనే వార్తా పత్రికలలోని ముఖ్యమైన వార్తలను భూతల కేంద్రం నుంచి వదిని వినిపించారు.

తరువాత రోదసీ యాత్రికులు మాట్లాడుతూ "నేడు మహాద్భుతంగా ధరిత్రి దృశ్యం వుంది. ప్రపంచంలో సగభాగం పైగా కన్పిస్తున్నది" అని అన్నారు.

"కన్పిస్తున్నది అఫ్రికాలాగా వుంది. ఎర్ర సముద్రం కూడా కన్పిస్తున్నది. మేఘావృతమై వుండటంతో మేము స్పష్టంగా చెప్పలేకపోతున్నాము. కిటికీలు మసకగా వున్నప్పటికి మనోహరంగా భూమి కన్పిస్తున్నది" అని అన్నారు.

అపోలో-8 నిర్మాణవ్యయం

కేప్‌కెనెడీ, డిసెంబర్ 22— చంద్రుని దిశగా పయనిస్తున్న అపోలో-8 రోదసీ నౌక నిర్మాణానికి 232.5 కోట్ల రూపాయలు వ్యయమయినప్పటికి రోదసి యాత్రికులకు మాత్రం మామూలు వేతనాలే ఇస్తారు.

ముగ్గురు రోదసి యాత్రికులు చంద్రుని చుట్టు ప్రదక్షిణంచేసి భువికి తిరిగి రావడానికి ఆరు రోజుల విశ్వాంతరాళంలో ప్రయాణం చేయవలసి వున్నప్పటికి వారికి అదనంగా ఒక్క పైసకూడా ముట్టదు.

బోర్మన్, లొవెల్‌కు రోజుకు 75.40 డాలర్లు, వారికంటె తక్కువ మిలిటరి హోదా కలిగిన యాండర్స్‌కు 60.99 డాలర్లు ముడుతుంది.

చైనాలో కొత్త ఉద్యమం

హాంగ్‌కాంగ్, డిసెంబర్ 22— నగరాలలోని విద్యార్థులను, నిరుద్యోగులను గ్రామీణ ప్రాంతాలకు పంపడానికి కొత్త ఉద్యమాన్ని చైనీస్ అధికారులు ప్రారంభించారు.

నిన్న రాత్రి ఎనిమిది గంటలకు ఒక ముఖ్యమైన ప్రకటన చేయనున్నట్టు పదే పదే శ్రోతలను హెచ్చరించిన పిమ్మట, "పీపుల్స్ డెయిలీ" పత్రికలో వచ్చిన ఒక వార్తను పీకింగ్ రేడియో ప్రసారంచేసింది.

కాస్యూ రాష్ట్రంలోని నగరవాసులలో ఒక బృందం గ్రామీణ ప్రాంతాలకు స్వచ్ఛందంగా వెళ్ళడానికి అంగీకరించిన విషయాన్ని ఆ ప్రసారంలో పీకింగ్ రేడియో ఉదహరించింది. ఈ ప్రసారాన్ని నేటి ఉదయం చైనాలోని అన్ని రేడియో స్టేషన్లు ప్రసారం చేశాయి.

విద్యాపంతులైన యువకులు గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళి, అక్కడ రైతులవద్ద "తిరిగి విద్యాభ్యాసం" చేయవలసిన అవశ్యకత ఎంతైనా కలదని మావో కొత్తగా అడేశాలు జారీ చేశారట.

నగరాలలో నివసించే అధికారులు, ఇతర ప్రజలు జూనియర్, సీనియర్ మిడిల్ స్కూల్, కాలేజి లేదా యూనివర్సిటీ విద్యను పూర్తిచేసిన తమ కుమారులను గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళేటట్లు నచ్చజెప్పాలని మావో హితబోధ చేస్తున్నారట.

కార్మిక సంఘాలు, యాజమాన్యం మధ్య సహకారానికై కృషి

—మంత్రి కె. వి. నారాయణరెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 23—

పనివారల సంఘం, మేనేజిమెంట్ల మధ్య సహకారానికి అధికారులు కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకం క్రింద శిక్షణ పొందేనిమిత్తం యజమానులు తగిన కార్మికులను ఎన్నికచేయవచ్చునని శ్రామిక మంత్రి సూచించారు

చట్టాలను సక్రమంగా అమలుపరచడంలో అధికారులకు, ఉద్యోగులకు సరిసమాన బాధ్యత కలదని వారు భావించాలని, పనివారల సంఘం, యాజమాన్యాల మధ్య సహకారం సిద్ధించే నిమిత్తం అధికారులు ఇతోధికంగా కృషి చేయాలని శ్రామిక శాఖ అధికారుల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఆ శాఖ మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి నేటి ఉదయం ఇక్కడ జూబిలీ హాలులో పేర్కొనారు.

ఫ్యాక్టరీలలో తగు సదుపాయాలుపొందేనిమిత్తం కార్మికసంఘాలు మేనేజిమెంటులో జరిపే చర్చలలో విఫలమైతే ఈ విషయాన్ని చట్టాలను అమలుపరచే అధికారులకు తెలియజేసి వాటి అమలు ద్వారా అట్టి సౌకర్యాలను పొందవచ్చునని ఆయన వివరించారు.

శ్రామిక శాఖ అధికారులు తమ తమ కేంద్రాలలో అదనపు కర్తవ్యాలను నిర్వర్తిస్తున్నందున అగ్రిమెంట్లు, అవార్డులు విస్తృతంగా అమలుజరగడంలో జాప్యం జరుగుతున్నదని, అయితే ఈ ప్రత్యేక కార్యభారాన్ని వహించే ఇన్‌స్పెక్టర్లను త్వరలో నియమించనున్నందున ఈ లోటు కూడా తొలగిపోగలదని ఆయన తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వం పనివారి విద్యా పథకం కింద నాయకుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొనే నిమిత్తం మేనేజిమెంటు తగిన పనివారిని ఎన్నుకొనవచ్చునని శ్రామికమంత్రి సూచించారు.

రాజ్యసభలో వాగ్వాదం

(1 వ పేజీ తరువాయి)

పాట్లకు మాత్రం నేను బాధ్యుడను కాను అని ఆయన వివరించారు.

శ్రీ భూపేష్ గుప్తా ఈ సందర్భంలో అంతరాయం కలిగించగా "పార్లమెంటరీ సంప్రదాయాలు మీకుతెలియవు" అనివుంత్రి అంతకుముందు గుప్తాచేసినవిమర్శకు ప్రతివిమర్శ చేశారు. గుప్తాను కూర్చొనమని అంటూ కొందరు కాంగ్రెస్ సభ్యులు కేకలు వేశారు.

రైల్వేలలో రోజువారీ నిర్వహణలో ఎన్నో సంఘటనలు జరుగుతూ వుంటాయి. సరిఅయిన సమాచారం అందించడం, అట్టి సంఘటనల వివరాలను మేము గైకొంటున్న చర్యలను గురించి సంతృప్తి పరచడం వరకు మాత్రం నేను సభకు బాధ్యత వహించాలి, అని శ్రీ పూనాచా వికదవరచారు.

ఈ ఘట్టంలో కాంగ్రెసు సభ్యుడు అబిద్ అలీ, గుప్తాల మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది, కొందరు సభ్యుల అభ్యంతరంపై అబిద్ అలీ గురించి గుప్తా ప్రయోగించిన కొన్ని మాటలను సభాధ్యక్షులు రికార్డు నుంచి తొలగించారు.

కాంగ్రెస్ సభ్యుల అభ్యర్థనపై సభాధ్యక్షులు తాను ఉపయోగించిన మాటను ఉపసంహరించుకొనాలని గుప్తాకు సూచించారు.

అబిద్ అలీ తనకు అంతరాయం కలిగిందనవి, మాట యిచ్చిన పక్షంలో తను ఉపయోగించిన మాటను "పదిసార్లు" ఉపసంహరించుకుంటానని గుప్తా అన్నారు.

సభాధ్యక్షులు: అందరిని అదుపులో పుంచగల బాధ్యత నేను నిర్వహించగలను.

అధికారుల చర్యలపై మంత్రిని పూర్తి బాధ్యత వున్నదని తన శాఖలో జరిగిన దానికి మంత్రి బాధ్యత వహించకుండా తప్పించుకొనజాలడని వాగ్లా కమిషన్ ఇచ్చిన తీర్పు ననుసరించి 1958 లో శ్రీ టి.టి. కృష్ణమాచారి రాజీనామా చేసిన విషయాన్ని శ్రీమల్కా గోవిందరెడ్డి ప్రస్తావించారు.

తన శాఖలో జరిగే కార్యనిర్వహణకు మంత్రి బాధ్యుడు, తన డిపార్టుమెంటులో ఎట్టి తప్పు జరిగినప్పటికి మంత్రి పార్లమెంటుకు బాధ్యత వహించవలసిన సమాధానం చెప్పవలసిన అవసరం వున్నది. డిపార్టుమెంటులో జరిగిన తప్పు మంత్రి రాజీనామా చేయడానికి తగినంత తీవ్రమైనదని నిర్ణయించవలసినది పార్లమెంటు. డిపార్టుమెంటు నిర్వహణ కార్యకలాపాలకు తాను బాధ్యుడుకానవి ఆయన (పూనాచా) చెప్పారాడు అని శ్రీ అర్జున్ అరోరా స్పష్టపరచారు.

అంతకుముందు మరొక కాంగ్రెసు సభ్యుడు శ్రీ కృష్ణన్‌కాంత్ మాట్లాడుతూ, నిర్వహణ అంశాలలో మంత్రికి బాధ్యత లేనిపక్షంలో వాటిపై ఆయనకు అధికారం కూడా వుండరాదు అని పేర్కొన్నారు. ఏమిజరిగినప్పటికి మంత్రి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా బాధ్యత వహించితీరాలి అని ఆయన అన్నారు.

ఫ్యూబ్లో సిబ్బంది విడుదల

సియోల్, డిసెంబర్ 24— అమెరికా గూఢచారి నౌక "ఫ్యూబ్లో"కు చెందిన 82 మంది నావికులు నేడు ఉత్తర కొరియా నిర్బంధం నుంచి విముక్తులైనారు. వీరు కొందు మాసాలపాటు బందీలుగా వున్న తర్వాత కొరియన్ తటస్థ ప్రాంతమైన పాన్‌మున్‌జామ్‌లో విడుదలైనారు.

కొరియన్ పరిహద్దులోని "నోరిబర్న్ బ్రిడ్జి" వద్ద అమెరికన్ ఖైదీలను అప్పగించారు.

వాషింగ్టన్‌లో రక్షణ శాఖ ఉపమంత్రి శ్రీ రిచర్డ్ ఫ్రిక్‌లండ్ ఈ విషయాన్ని తెల్పుతూ ఆనవరి 23 వ తేదీన ఫ్యూబ్లో నౌకపట్టుబడినప్పుడు విహరుడైన నావికుని శవపేటికను ఉత్తర కొరియన్‌లు మొట్టమొదటగా స్వాధీనం చేసినట్టు ప్రకటించారు.

తర్వాత మిగిలిన 82 మంది నావికులు బ్రిడ్జిదాటి వచ్చారు.

ఫ్యూబ్లో నౌక ఉత్తర కొరియాపై గూఢచారి చర్యలు జరిపినట్టు ఒప్పుకుంటూ పాన్‌మున్‌జామ్‌లోని అమెరికన్ ప్రతినిధులు ప్రకటన చేసిన తర్వాతనే సిబ్బంది విడుదల అయ్యాయి.

బిర్లా మందిరం సమస్య

పార్లమెంటుకు "మాస్ పిటిషన్" పెటాలని అఖిలపక్ష పౌరసంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 23— బిర్లా మందిరాన్ని జాతీయ స్మారక చిహ్నంగా మార్చాలని కోరుతున్న అఖిలపక్ష పౌరసంఘం నిన్న ఇక్కడ శ్రీమతి అరుణా అసఫ్‌అలీ నాయకత్వాన సమావేశమై గాంధిజి మృతి చెందిన ప్రదేశాన్ని పేకరించి జాతీయ స్మారక చిహ్నంగా మార్చాలని కోరుతూ పార్లమెంటుకు "మాస్ పిటిషన్" పెట్టాలని నిర్ణయించింది

గాంధిజీ హత్యకావించబడిన ప్రదేశంలో పున్న గొడలను తొలగించాలని గాంధీ శత జయంత్యుత్సవ కమిటీని, కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని సంఘం నిర్ణయించింది.

బిర్లా మందిరం మాన్పు ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించాలని సంఘం తీర్మానించింది.

ఇందిరాగాంధి కలకత్తా ఆగమనం

కలకత్తా, డిసెంబర్ 23 — శ్రీమతి ఇందిరాగాంధి మిడ్నాపూర్ జిల్లా కలైకుండా నుంచి ప్రత్యేక విమానంలో ఇక్కడికి వచ్చారు.

డండం విమానాశ్రయంవద్ద రాష్ట్ర గవర్నర్, శ్రీ ధర్మవీర, డాక్టర్ సి. పి. చుందర్ ప్రభృతులు ఆమెకు స్వాగతం చెప్పారు.

శ్రీ అతుల్యఘోష్ శ్రీమతి పూల్‌రేణు గుహ ఆమెతోపాటు అదే విమానంలో వచ్చారు.

ఆమె నగరంలోనికి ఒక కారులో వెడుతూవుండగా దారి పొడుగునా వేలాది ప్రజలు ఆమెకు స్వాగతం చెప్పారు.

భునిజాల ఎగుమతుల పెంపుదలకు కృషి

భారత రాయబార కార్యాలయాలలో ప్రత్యేకంగా ఉద్యోగుల నియామకం

న్యూఢిల్లీ, డిసెంబర్ 23— భునిజాల ఎగుమతులను అభివృద్ధి చెందించే నిమిత్తం అమెరికా, రష్యా, బ్రెజిల్, ఆస్ట్రేలియా, జపాన్, బ్రిటన్‌లలోని భారత రాయబార కార్యాలయాలలో ప్రత్యేకంగా ఉద్యోగులను నియమించాలని ప్రభుత్వం సంకల్పించినట్టు కేంద్ర ఉక్కు, గనుల స్టేట్ మంత్రి శ్రీ పి.సి. సేథీ నేడు రాజ్యసభలో చెప్పారు.

ఇందుకు సాలీనా రెండున్నర లక్షల రూపాయలు వ్యయం కాగలదని ఆయన అన్నారు.

భారత ఆర్థిక సంఘం స్వర్ణోత్సవ సమావేశం

హైదరాబాద్‌లో గురువారంనాడు ఉపప్రధానిచే ప్రారంభం

హైదరాబాద్, డిసెంబర్ 23— భారత ఆర్థిక సంఘం స్వర్ణోత్సవ సమావేశానికి ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ వచ్చే గురువారం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రారంభోత్సవం చేస్తారు.

నాలుగు రోజులపాటు జరిగే ఈ సభకు దేశమంతటి నుంచి 500 మంది ప్రతినిధులు హాజరవుతారు.

ఈ సభ సందర్భంగా జరిగే విద్యా విషయక వివిధ గోష్ఠులలో ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డి. ఆర్. గాడ్గిల్, రిజర్వు బ్యాంకు గవర్నర్ శ్రీ ఎల్.కె.ఝా మొదలైన సుప్రసిద్ధ ఆర్థిక వేత్తలు పాల్గొంటారు.

ఈ సభలో చతుర్థ పంచవర్ష ప్రణాళికపై కూడా చర్చలు జరుగుతాయి.

మహా సభ నిర్వహణకు సౌకర్యం కలిగించే నిమిత్తం విశ్వవిద్యాలయంవారు ఒక వారం సెలవు ప్రకటించారు.

అల్లాబాద్‌లో తండ్రిని చంపిన తనయుడు పరారు

అల్లాబాద్, డిసెంబరు 23— దరాజ్ గంజ్ ప్రాంతంలో నేడిక్కడ 22 ఏళ్ళ కొడుకు 60 ఏళ్ళ తండ్రిని పొడిచివేశాడు.

సెలవు సాదరుకు తండ్రి డబ్బులు ఇవ్వడానికి నిరాకరించగా కొడుకు రెచ్చిపోయి కత్తిదూసి ఆ వృద్ధుని పొడిచి వేశాడు.

తండ్రి అక్కడికక్కడే మరణించాడు. తప్పించుకొని పోయినట్టు అనుకొంటున్న కుమారుని కోసం పోలీసులు అన్వేషిస్తున్నారు.

విందుకు వ్యయమెంత?

తలసరి రు. 47.50 ఖర్చుకు మంత్రి సమర్థన

న్యూఢిల్లీ, డిసెంబర్ 23— గత నవంబర్ పదవ తేదీన బైలడిల్లా కాకరాయి ప్రాజెక్టు ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన ఖనిజాభివృద్ధి సంస్థ చేసిన విందులో ప్రతి మనిషికి రు. 47.50 లు అయినట్టు నేను రాజ్యసభలో చెప్పడం జరిగింది, "ప్రజల ధనాన్ని ప్రభుత్వం దుర్వినియోగం" చేస్తున్నట్టు పలువురు సభ్యులు ఆరోపించారు.

ఆ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి మొత్తం లక్షన్నర రూపాయలు ఖర్చు అయినట్టు అంచనా వేయడం జరిగిందని, అందుకు సంబంధించిన అకౌంట్లు ఇంకా పూర్తికాలేదని తొలుత ఉక్కు, గనుల స్టేట్ మంత్రి శ్రీ పి. సి. సేథీ, శ్రీ ఎమ్. వి. భద్రయంకు తెలిపారు.

ప్రారంభోత్సవానికి ప్రముఖులను ఢిల్లీ నుంచి చేరవేయడానికి ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ నుంచి ఒక అవ్రో విమానాన్ని అద్దెకు తీసుకొన్నామని విందు ఏర్పాట్లను విశాఖపట్నంలోని ఒక కేటరర్ చేశారని, అతిథులకు విందు ఖర్చును జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ భరించినదని, విందులో ప్రతివ్యక్తికి రు. 47.50ల చొప్పున వ్యయమైనదని ఆయన అన్నారు.

కోరు దిక్కరణల బిల్లుపై ప్రత్యేక సంఘం

విజ్ఞాపనలు, సాక్ష్యాలకు వచ్చే ఫిబ్రవరి 15 గడువు

న్యూఢిల్లీ, డిసెంబరు 23— కోర్టు ధిక్కరణకు సంబంధించిన బిల్లుపై 1969 ఫిబ్రవరి 15 కు ముందుగానే వ్యక్తులు ప్రజా సంస్థలు, సంఘాలు విజ్ఞాపనలు పంపాలని, కోర్టు ధిక్కరణ బిల్లుపై పార్లమెంటు సభ్యుల సంయుక్త సంఘం తన సమావేశంలో నిర్ణయించింది.

ఈ సమావేశానికి శ్రీ ఎం. పి. భార్గవ అధ్యక్షత వహించారు.

బిల్లుకు తుది రూపం ఇవ్వబోయే ముందుగా, సంస్థలు వ్యక్తులు తమ విజ్ఞాపనలను 60 ప్రతులు పైనుదహరించిన శీర్షికనాటికి సెక్రటేరియట్, రాజ్యసభ, పార్లమెంట్ హౌసు, న్యూఢిల్లీకి పంపాలని, ఆ విజ్ఞాపనలను ఈ సంఘం పరిశీలిస్తుందని నిర్ణయమైంది.

విజ్ఞాపనలలోబాటు మౌఖికంగా సాక్ష్యం చెప్పదలచినవారు సంఘానికి తెలియపరచాలి.

కొన్ని కోర్టులు దిక్

"బుచ్చిరెడ్డిపాలెంలో జూనియరు కాలేజి"

ఇరువురు మంత్రులకు స్థానికప్రముఖుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) నెల్లూరు, డిసెంబరు 23—

బుచ్చిరెడ్డిపాలెంలో జూనియరు కాలేజి స్థాపనావశ్యకత కలదని మొన్న ఇరువురు రాష్ట్ర మంత్రులకు స్థానిక ప్రముఖులు విజ్ఞప్తి చేశారు.

బుచ్చిరెడ్డిపాలెం పంచాయతీ సమితి ప్రాథమికోపాధ్యాయుల అధ్యర్యాన సమితి ఆఫీసు భవనంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి శ్రీ ఎస్. చెంచురామానాయుడు అధ్యక్షతన సమితి అధ్యక్షులు శ్రీ దొడ్ల లక్ష్మీనరసారెడ్డి చిత్రపటాన్ని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఆవిష్కరించారు.

సమితి ప్రాథమికోపాధ్యాయ సంఘం కార్యదర్శి శ్రీ ఎం. మల్లికార్జునరాజు అతిథులకు స్వాగతం పలికారు.

మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రంలో, ఒక సమితి అధ్యక్షుని చాయా చిత్రాన్ని ఉపాధ్యాయులు ఆవిష్కరించడం చాలా సంతోషంగా వున్నదని, ఇది ఇతర సమితులవారికి ఆదర్శప్రాయంగా వుంటుందని, బుచ్చిరెడ్డిపాలెంలో శ్రీ దొడ్ల లక్ష్మీనరసారెడ్డి హైస్కూలుకు రెండు లక్షల రూపాయల భూరివిరాళం ఇచ్చి ఉపాధ్యాయులకు, గ్రామ ప్రజలకు సమితి పరిపాలనలో ఎటువంటి పరిడదుకులు లేకుండా కృషి చేస్తున్నందుకు అభినందనీయులని ప్రశంసించారు.

జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ కోరబత్తిన చిన్నయ్య శ్రీ దొడ్ల లక్ష్మీనరసారెడ్డి సేవల గురించి ఉన్యసించారు.

శ్రీ మరుపూరు కోదండరామిరెడ్డిమాట్లాడుతూ బుచ్చిరెడ్డిపాలెం రాజకీయపార్టీలకు, ధనిక కుటుంబాలకు ప్రఖ్యాతి చెందిన తాలూకా అన్నాడు.

బహిరంగసభలో శ్రీయుతులు వేమారెడ్డి వెంకురెడ్డి, పెళ్ళకూరు రామచంద్రారెడ్డి, జి.సి. కొండయ్య, బెజవాడ పాపిరెడ్డి, మేనకూరు గోపాలరెడ్డి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి చెంచురామానాయుడు మాట్లాడారు.

శ్రీమతి దేవాల దమయంతీదేవి మాట్లాడుతూ చాల మంది విద్యార్థినిలు ఎస్. ఎస్. ఎల్.సి. వరకు చదివి; సినిమాలు, పుస్తకాలు చదివి చెడిపోతున్నారన్నారు.

వివిధ విద్యాసంస్థలసంఘ ఉపాధ్యాయులు సన్మాన పత్రాలను, పద్యాలను చదివి సమర్పించారు.

శ్రీకాకుళం కాలేజి విద్యార్థి బృందం వారు "ప్రజాస్వామ్య విద్యార్థి" నృత్య నాటికను శ్రీ శ్యామలరావు బృందం అధ్యర్యాన ప్రదర్శించారు.

లంచగొండితనం నిర్మూలన

శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు వివరణ

కాకినాడ, డిసెంబరు 23—అన్ని రంగాలలోను నీతిపరులు, అనీతిపరులు వుంటారని, బలే బాధ్యతారహితంగా అధికారులందరిని విమర్శిస్తే విజాయితీతో పని చేసే అధికారులు నొచ్చుకుంటారని. ఎక్కడైనా లంచగొండితనం కనిపిస్తే ప్రాతిమూలకంగా కలెక్టరుకు తెలియచేయాలని శాసనమండలి సభ్యులు, మాజీ విద్యా మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు ఇటీవల జిల్లా పరిషత్ సమావేశంలో అన్నారు.

సమావేశానికి శ్రీ ఎస్. బి. పి. బి. కె. సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు.

కలెక్టర్ శ్రీ పి. ఎస్. కృష్ణన్ మాట్లాడుతూ వచ్చే వేసవిలో ఏర్పడే పరిస్థితిని నివారించేందుకు ఇప్పటినుంచే ప్రయత్నాలు చేయాలని అన్నారు.

దుర్భిక్ష పీడితమైన 12 సమితులలో కరవు సహాయక పనులు ఎలా ఉపయోగపడుతున్నది కలెక్టర్ వివరించారు.

సెప్టెంబరు నెలాఖరువరకు 46,08.782 రూపాయలు ఎలా ఖర్చుపెట్టిందీ ఆయన తెలియజేశారు.

విశాఖపట్టణంలో దుర్భిక్ష పరిస్థితులు, ముదుగు విపరీతంగా వున్నా ధాన్యం ధరలను అదుపులో వుంచడంలో కలెక్టర్, జిల్లా రెవిన్యూ అధికారులు తీసుకొన్న చర్యలను శాసనసభ్యులు శ్రీ ఎం. వి. రాఘవరావు ప్రశంసించారు.

తక్కావీ ఋణాలను ఇవ్వడానికి సిబ్బందిని అదనంగా నియమించాలని ఆయన సూచించారు.

సహాయక గ్రాంటులో సగం దుర్వినియోగం జరుగుతున్నదని శ్రీ వీరరాఘవరావు అన్నారు.

బాధితులకు సహాయం చేయడంలో ప్రజలు ముందుకు రాకపోతే లూటీలు జరిగే ప్రమాదం వున్నదని ఆయన హెచ్చరించారు.

విశాఖపురం ప్రాంతంలో మంచినీటి సరఫరా విషయంలో శ్రద్ధవహించాలని శ్రీ వీరరాఘవరావు సూచించారు.

సహాయక పనుల నిర్వహణ కూలీలకు కాకుండా రైతులకు అప్పగించాలని శ్రీ పంతం ప్రసాదరావు అన్నారు.

అధికారులు సమర్పించిన వట్టి అంకెలపై కరవు పరిస్థితులను చర్చించినందు వలన ప్రయోజనం ఏమీ లేదని శ్రీ సి. వి. కె. రావు అన్నారు.

తమ ప్రాంతానికి సహాయం చేస్తున్నందుకు పరిషత్ అధ్యక్షులు శ్రీ సత్యనారాయణకు, కలెక్టరుకు శ్రీ మల్లికార్జునుడు కృతజ్ఞత చెప్పారు.

కడప జిల్లాలో కాంగ్రెసు పార్టీకి అనుకూల్యం కనిపించినంతగా లేదని భావన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, డిసెంబరు 23—ప్రజల వైఖరి కాంగ్రెసుపట్ల అనుకూలంగా కన్పించినగల జనరల్ ఎన్నికలలో ఎక్కడా కాంగ్రెసుకు చెప్పుకోనదగిన మేలు సిద్ధించలేదని కడప జిల్లా పరిషత్ అధ్యక్షులు డాక్టర్ డి ఎన్. రెడ్డి ఇటీవల ఇక్కడ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాకానితో జరిపిన చర్చలలో అన్నారు.

శ్రీ కాకాని అధికార పర్యటనపై ఇక్కడకు వచ్చారు.

ప్రజల వైఖరి కాంగ్రెసు సంస్థను ఏటిష్టం చేయలేదని, గత జనరల్ ఎన్నికలలో ఎంతలేదన్నా 20 నుంచి 25 లక్షల వరకు ఒక్క కడప జిల్లాలోనే వ్యతా అయి వుంటుందని శ్రీ రెడ్డి అన్నారు.

కడప జిల్లాలో కాంగ్రెసు సంస్థను ఏటిష్టంచేయడానికిగల అనుకూల పరిస్థితులను చర్చించడానికి శ్రీ కాకాని ఇక్కడకువచ్చారు.

శ్రీయుతులు బి. రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి, శివరామయ్య, నాగిరెడ్డి సుబ్బరెడ్డి, తదితరులు పార్టి పరిస్థితులపై చర్చించారు.

రాష్ట్రంలో ఉగ్రవాదులు

ఆంధ్రప్రదేశ్‌లో ఉగ్రవాదుల చర్యలకు సంబంధించినంతవరకు ఆందోళన పడవలసిన పరిస్థితులేమీలేవని శ్రీ కాకానిచెప్పారు.

దివి తాలూకాలో ఇటీవల పోలీసులు కాలినడకన పర్యటన, కవాతు గురించి ప్రస్తావిస్తూ నిజానికి అటువంటి కవాతు ప్రదర్శనలవసరం ఏమీ లేదని, కాగా, అయా ప్రాంతాలలో ఉగ్రవాదులు ప్రజలంగా వున్నారన్న అభిప్రాయాన్ని కలుగజేస్తాయని శ్రీ కాకాని వ్యాఖ్యానించారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో జనసంఘం, డి.ఎం.కె, ఇటీవల కాలంలో బలం పుంజుకొనడం గురించి ప్రస్తావిస్తూ అవి పెరిగితే కాంగ్రెసుకేమీ ఇబ్బంది లేదని అన్నారు.

"ఎథీయిస్ట్" పత్రిక ఆవిష్కరణ

విజయవాడ, డిసెంబరు 23— "మన దేశంలో సమస్యలు పరిష్కారం కాకుండా కొనసాగుతూ ఉండడానికి ప్రజలలోని నిష్క్రియత కారణం. మతదృష్టి, కర్మ సిద్ధాంతం ప్రజలను రాజకీయంగాను, సాంఘికంగాను చైతన్యవంతులు కాకుండా అడ్డంతగిలి ప్రక్కదారిన పట్టిస్తున్నాయి. స్వాతంత్ర్యానంతరం అధికారంలో కివచ్చిన వారు ప్రజలలో స్థబ్దత పెంచే మతదృష్టిని, బానిసభావాన్ని తీసివేసే బదులు, తమ స్వార్థాలు మాత్రమే చూచుకుంటూ దైవ నమ్మకాన్ని, మతదృష్టిని మరింత పెంపొందించి ప్రజలలో అన్యాయాలను ఎదిరించే పోరాట శక్తిని అణచివేస్తున్నారు. ఈ పరిస్థితిని తొలగించి విప్లవ వాతావరణం ప్రజలలో వ్యాపించవలెనంటే నాస్తికత్వం ఎంతైనా అవసరం" అని సత్యమ జర్మనీలో హైడల్ బర్గ్ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టరు వి. ఎస్. మర్ల మొన్న ఏలమట నాస్తిక కేంద్రంలో "ది ఎథీయిస్టు" ఇంగ్లీషు మాసపత్రిక తొలిసంచికను ఆవిష్కరిస్తూ అభిప్రాయించారు.

పత్రికను విజయవంతంగా నిర్వహించడానికి తాను జర్మనీ నుంచి అన్ని విధాల సహకరించగలనని ఆయనవాగ్దానంచేశారు.

శ్రీ లవణం తొలుత స్వాగతం పలుకుతూ ఆంధ్రదేశంలో నాస్తికోద్యమ చరిత్రను వివరించారు. శ్రీ గోరాకు, శ్రీ మర్లకు కూరగాయల దండలను వేశారు.

శ్రీ గోరా మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా నాస్తిక ప్రచారంలో తమకు కలిగిన అనుభవాలను వివరించారు. "ది ఎథీస్ట్" పత్రిక వెలువడడం నాస్తికత్వం పట్ల ప్రజలు చూపుతున్న అభిమానానికి, ఉత్సుకతకు నిదర్శనమని ఆయన అన్నారు.

మానవునిలోని బానిస భావానికి నాస్తికత్వంవ్యతిరేకమని, కనుక ఒక్క తాత్విక రంగంలో మాత్రమేకాక రాజకీయ, సాంఘిక, ఆర్థిక, వైజ్ఞానిక రంగాలలో కూడా బానిస ప్రవృత్తిని నిర్మూలించి వ్యక్తిని బాధ్యతగల పౌరునిగా, పరిసరాలను సరిదిద్దగల యజమానిగా రూపొందించడం నాస్తిక కార్యక్రమమని శ్రీ గోరా అన్నారు.

శ్రీయుతులు కె. కన్నయ్య, పండిత గొర్రెపాటి వెంకటసుబ్బయ్య, దుహబూబ్ ఆదం, ఎ.వి. శ్రీనివాసన్ శ్రీ గోరా సాహిత్యోపేతమైన కృషిని అభినందిస్తూ సభలో ప్రసంగించారు.

గుంటూరుజిల్లా ప్రత్తిపాడుసమితి చినకొండ్రుపాడులో విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం చేస్తున్న గుంటూరు జిల్లాకలెక్టర్ శ్రీ ఎం వెంకటరత్నం, ఆయన కుడిప్రక్క జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ మేడూరి నాగేశ్వరరావును కూడా చూడవచ్చు

గుంటూరులో యువ నాయకుల శిక్షణ శిబిరం

లెస్లీసాహ్ని ప్రజాస్వామ్యంలో శిక్షణా కార్యక్రమం క్రింద జనవరిలో ఏర్పాటు

గుంటూరు, డిసెంబరు 22 — ప్రజాస్వామ్యంలో శిక్షణ నిమిత్తం లెస్లీసాహ్ని కార్యక్రమంలో భాగంగా 1969 జనవరి 16 నుంచి 31 వరకు గుంటూరులో యువనాయకుల శిక్షణా శిబిరం నిర్వహించబోతున్నట్టు కార్యక్రమం ఫీల్డ్ అధికారి శ్రీ జి. హనుమంతరావు ప్రకటిస్తున్నారు.

ఈశిబిరంలో శిక్షణ ఇచ్చేందుకు యువకులయిన ప్రజా కార్యకర్తలను. యువక సంస్థల నాయకులను ప్రస్తుతం చదువుకుంటూవుండవి విద్యార్థి నాయకులను తీసుకుంటారు.

శిక్షణ కార్యక్రమంలో ఉపన్యాసాలు, చర్చల తరగతులు కమిటీ సమావేశాలు, మాల్-పార్టిసిపెంటు. క్రమశిక్షణలో శిక్షణ, గ్రామాలకు వెళ్ళి ప్రజావసర అంశాలపై గ్రామస్థులతో చర్చలు జరపడంవంటి అంశాలు వుంటవి.

ఆర్థిక, రాజకీయ అంశాలు. ప్రాథమిక స్వతంత్రాలు. ఫెడరల్ విధానం, ప్రజాస్వామ్యం సోషలిజం, కమ్యూనిజం. లిబరలిజం, గాంధీయిజం. పర్యోదయం, అంతర్జాతీయ సంబంధాలు ప్రస్తుతరాజకీయ పరిస్థితి, ప్రజాశాసకులు, జనాభా. కుటుంబనియంత్రణ వంటి విషయాలపై బొంబాయి, మద్రాసు. హైదరాబాద్ పట్టణాల నుంచి వచ్చిన ప్రముఖ అధ్యాపకులు, ప్రజానాయకులు ఉపన్యాసాలు ఇస్తారు.

శిబిరంలో అధ్యయనాల డైరెక్టర్‌గా శ్రీ టి. కృష్ణమ్మచౌదరి వ్యవహరిస్తారు.

శ్రీ ఎస్. కె. పాల్కీవాలా, శ్రీమతి లెస్లీ సాహ్ని, ఎమ్.ఆర్. పాయ్. శాంతిలాల్‌షా, ఎమ్. ఆర్. మసాని ప్రభృతులు సభ్యులుగా గల డైరెక్టర్ల బోర్డు లెస్లీసాహ్ని కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం క్రింద ఇప్పటికి 13 శిబిరాలునిర్వహించడం జరిగింది. ఇప్పుడు గుంటూరులో ఏర్పాటు చెస్తున్న శిబిరం ఆంధ్రలో మొట్ట మొదటగా ప్రారంభింపబడుతున్నది.

స్కూల్ ఫైనల్, పై చదువు చదివిన యువనాయకులు 35సంవత్సరాలకు మించనివారు ఈ శిక్షణశిబిరంలో చేరవచ్చు.

చేరదలచుకున్నవారు పేరు, చిరునామా, వయస్సు, విద్యార్హతలు, వృత్తి, రాజకీయ, సాంఘిక రంగాలలో అనుభవం వగైరాలు తెలుపుతూ శ్రీ బి.వి. శివయ్య, లక్ష్మీపురం, గుంటూరు.2 చిరునామాకు ఈ నెల 30 లోగా దరఖాస్తు చేయాలి.

ముల్కీ నిబంధనలకు నిరసనగా కాకినాడలో సమ్మె

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, డిసెంబరు 23— ముల్కీ నిబంధనలకు విరసన తెలియజేస్తూ రంగరాయ వైద్య కళాశాల, ప్రభుత్వ శ్రీల పాలిటెక్నిక్, పరిశ్రమల శిక్షణ సంస్థ, రెండు బారికోన్నత పాఠశాలలు, తదితర ఎలిమెంటరీ పాఠశాలల విద్యార్థులు మొన్న సమ్మె చేశారు. రిజర్వేషన్ లేకుండా అందరికీ ఉపాధి సౌకర్యాలు కలిగించాలని, ముల్కీ నిబంధనలను ఎత్తివేయాలని నినాదాలిస్తూ అయిదు వందల మంది విద్యార్థులు పట్టణమంతా ప్రదర్శనలు జరిపారు.

రాజంపేట డివిజన్‌లో రక్తచందనం అక్రమ రవాణా నిరోధం

కడప, డిసెంబరు 23—కడచిన ఆదివారంనాడు ఆరటిపండ్ల చాటున 25 వేల రూపాయలు విలువజేసే రక్తచందనపు కర్రను అక్రమంగా లారీలో మద్రాసు వైపుకు కొనిపోతూ వుండగా కడప జిల్లా రాజంపేట డివిజన్ అడవుల అధికారులు పట్టుకొన్నారు.

కడచిన మూడేళ్ళనుంచి రాజంపేట డివిజన్ అటవీ శాఖ అధికారులే ఎనిమిది లక్షల రూపాయలు విలువచేసే రక్తచందనం కర్రవాణాను నిలిపివేసి స్వాధీనపరచుకొన్నారట.

పదివేల పంచాయతీలకు ఆర్థిక వనరుల లోపం

కాకినాడ సభలో శ్రీ ఐ. జె. నాయుడు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) కాకినాడ, డిసెంబరు 23—

రాష్ట్రంలో వున్న 15 వేల పంచాయతీలలో పదివేల పంచాయతీలు గుమస్తాను కాని, నౌకరును కాని నియమించుకోలేని ఆర్థిక దుస్థితిలో వున్నాయని, ఈ విషయాలను గుమస్తాలు గుర్తించవలెనని మొన్న ఇక్కడి సూర్యకళా మందిరంలో జరిగిన తూర్పుగోదావరి జిల్లా పంచాయతీ గుమస్తాల సంఘం తృతీయ వార్షిక సభలో పంచాయతీరాజ్ కమిషనరు శ్రీ ఐ. జె. నాయుడు విజ్ఞప్తి చేశారు.

"మొదట్లో పంచాయతీ రాజ్యం విజయవకాశం ఎగురవేసిన, తర్వాత ఎందుకు విమర్శనలకుగురిఅవుతున్నదో అనూహ్యంగా ఉంటున్నది. ఈ విమర్శ చట్టం లోపంవల్ల వస్తున్నదో లేక దానిని అమలు జరపడంలో లోపంవల్ల వస్తున్నదో అర్థం కావడం లేదు. ఈ విమర్శలను ఎదుర్కొని, సమర్థవంతంగా పనిచేసిన రోజున ఏ పంచాయతీ గుమస్తాలుతమ కోర్కెలను సాధించుకోవడంలో కృతకృత్యులు కాగలరు" అని ఆయన స్పష్టంచేశారు.

రాజకీయాలలో జోక్యానికి పోవద్దని, విజాయితీతో సమర్థవంతంగా, కష్టించి పని చేయవలెనని పంచాయతీ గుమాస్తాలను శ్రీ నాయుడు కోరారు.

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ ఎస్. బి. పి. బి. కె. సత్యనారాయణరావు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ సత్యనారాణరావు మాట్లాడుతూ మూడంతస్థుల విధానంలో ఉన్న పంచాయతీలకు, సమితులకు, జిల్లాపరిషత్తులకు అవినాభావ సంబంధంలేదని చెప్పారు. పంచాయతీలలో జరుగుతున్న కార్యక్రమాలకు, జిల్లా పరిషత్తుకు ఏ విధమైన సంబంధం లేదని ఆయన అన్నారు. పంచాయతీ రాజ్య వ్యవస్థలోపనిచేస్తున్న ఉద్యోగుల విషయమాన్ని ఇప్పుడు అనధికారులు చేస్తున్నట్టుగా కాక ప్రభుత్వోద్యోగులు చేసేటట్టుగా చేసి, తద్వారా పంచాయతీ రాజ్య వ్యవస్థను పటిష్ఠవంతంగా చేయవలసినదిగా శ్రీ నాయుడును పరిషత్తు అధ్యక్షులు కోరారు.

పంచాయతీరాజ్య శాఖలో సమర్థవంతులైన ఉద్యోగులు లేనివిషయంలోనే ఇతర శాఖల నుంచి ఉద్యోగులను పంచాయతీ రాజ్య శాఖలో నియమించేట్టు చూడవలెనని మూడు అంతస్థుల పరిపాలనను సమన్వయం చేసి రెవిన్యూశాఖ చూసేటట్టు చేయవలెనని శ్రీ సత్యనారాయణరావు సూచించారు.

గత నాలుగు సంవత్సరాలుగా తూర్పుగోదావరి జిల్లాలోని పంచాయతీలు నూటికి నూరు పాళ్ళు పన్నులను వసూలుచేస్తున్నా ప్రభుత్వం నుంచి కనీసం ప్రశంస అయినా లేనందుకు అయన విచారం వెలిబుచ్చారు.

జిల్లాకలెక్టరు శ్రీ పి. ఎస్. కృష్ణన్ జిల్లాలో పంచాయతీలు, సమితులు, జిల్లాపరిషత్‌ల సమష్టి అధ్యర్యాన ఉత్పత్తి ప్రణాళిక విజయవంతంగా అమలు జరుగుతుందని అన్నారు.

తొలుత రాష్ట్ర సంఘం అధ్యక్షులు శ్రీ జి. సుబ్బరాజు స్వాగతం పలికారు.

జిల్లా సంఘం కార్యదర్శి శ్రీ వెంకటేశ్వర్లు పంచాయతీ రాజ్య కమిషనర్‌కు వినతిపత్రాన్ని సమర్పిస్తూ, పంచాయతీలో పని చేస్తున్న బిల్‌కలెక్టర్లు జీతాలస్కేళ్ళను, ఇతర సంస్థలలో పనిచేస్తున్న ఎల్.డి.సి.ల వేతనాలతో సమం చేయవలెనని అభ్యర్థించారు.

మూడు అంతస్థులలో పనిచేసే ఉద్యోగులకు ఒకేరకమయిన ఉద్యోగ పరిస్థితులను కలుగజేయవలెనని. గ్రూప్ ఎగ్జిక్యుటివ్ పోస్టులకు పంచాయతీ గుమస్తాల కోటాను కేటాయించవలెనని, ప్రస్తుతం పంచాయతీ నిబ్బందికి కోతను విధించరాదని కమిషనరుకు శ్రీ వెంకటేశ్వర్లు విజ్ఞప్తిచేశారు.

శ్రీమతి ఐ. వెంకటరత్నాదేవి నాయుడు జిల్లాలో ప్రపథమంగా నూటికి నూరుపాళ్ళు పన్నులను వసూలుచేసిన పంచాయతీలకు, సమితులకు, డివిజనులకు చెందినఅధికార, అనధికారులకు బహుమతుల ప్రదానం చేశారు.

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్యపరిషత్తువారు గత నాలుగు సంవత్సరాలుగా నూటికి నూరుపాళ్ళు పన్నులు వసూలుచేసినందుకు తూర్పు గోదావరి జిల్లాకు బహూకరించిన వెండి అశోకస్థూపాన్ని జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎస్. బి. పి. బి. కె. సత్యనారాయణరావు అందుకొన్నారు.

జిల్లా పంచాయతీ ఆఫీసరు శ్రీ బళ్ళ పెదకాపు కార్యనిర్వాహకవర్గం సభ్యులను పరిచయంచేశారు.

రంగుల చెరువు సందర్శన

పంచాతీలు, సమితులు, తూర్పుగోదావరి జిల్లాపరిషత్తు సమష్టిగా నిర్వహిస్తున్న గుంటూరు రంగులచెరువు అభివృద్ధి పథకం అమలుపరచే ప్రదేశాన్ని రెవిన్యూ బోర్డు నలుగురు సభ్యులు, పంచాయతీరాజ్య కమిషనరు శ్రీ ఐ. జె. నాయుడు మొన్న సందర్శించారు.

కమిషనర్‌కు, జిలా రెవిన్యూ ఆఫీసరు శ్రీ ఎం. ఎస్. రాజాజీకి కార్యదర్శి సమితి అధ్యక్షులు శ్రీ బిరుదా సూర్యనారాయణ అనే పకీరురావు స్వాగతం చెప్పారు.

ఈరంగుల చెరువు పథకానికి లక్షరూపాయలను పెట్టుబడి పెట్టారు.

గుంటూరు, డిసెంబరు 23— అఖిల భారత 39 వ వార్షిక క్రైస్తవ మహాసభ 29 నుంచి 31 వ తేదీవరకు కాన్పూరులో జరుగుతుందని, కలకత్తా రిపైర్డు జడ్జి శ్రీ ఎస్.ఎం. బెనర్జీ అధ్యక్షత వహిస్తారని మహాసభ కార్యదర్శి శ్రీ పి. కొరయ్య తెలియజేశారు.

కేంద్ర కార్మిక పునరావాసశాఖ డిప్యూటీ మంత్రి డాక్టరు ఎస్. సి. జమీర్ సభను ప్రారంభిస్తారు.

హరిజన, హరిజన క్రైస్తవ రాష్ట్రసభ

విజయవాడలో జరుపుటకు నిర్ణయం

విజయవాడ, డిసెంబరు 23— రాష్ట్ర హరిజన, హరిజన క్రైస్తవ జాతీయసభ రానున్న జనవరిలో జరుపుటకు ఇక్కడ కార్యకర్తలు నిర్ణయించారు.

సమావేశానికి శాసనమండలి సభ్యులు శ్రీ అప్పికట్ల బోనెఫ్ అధ్యక్షత వహించారు.

రెవరెండ్ ఎన్.డి. ఆనందరావు సభను ప్రారంభించారు.

శ్రీయుతులు బి. పి. మోజెస్, జె. ఆనందరావు, ఎ. కొండేశ్వరరావు, బొంగరాల భాస్కరరావు, బెల్లంకొండ ప్రసాదరావు హరిజన, హరిజన క్రైస్తవుల సమస్యలను గురించి ప్రసంగించారు.

విద్యుచ్ఛక్తి రేట్ల పెంపుదలపై దావా

అమలాపురం మున్సిఫ్ తాత్కాలిక ఇన్‌జంక్షన్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అమలాపురం, డిసెంబరు 23— రాష్ట్ర విద్యుత్ బోర్డు, విద్యుత్ శాఖలు విద్యుత్తు రేట్లను పెంచడం వాటిని వసూలు చేయడానికి అమలాపురం జిల్లా ప్రిన్సిపల్ మున్సిఫ్ తాత్కాలిక ఇన్‌జంక్షన్ ఉత్తర్వును జారీచేశారు.

రెల్లా ఫొటోగ్రాఫర్ల సంఘం సభ్యులు శ్రీ కాళే శ్రీరాములు తదితరులు, ప్రతి "కిలోవాట్ కనక్టెడ్ లోడ్"కు కనీస ఛార్జీని అయిదు రూపాయలు నుంచి 25 రూపాయలకు పెంచడం దారుణమని, అన్యాయమని వాదిస్తూ దావావేశారు.

ఫొటో గ్రాఫర్ల సంఘం తరపున శ్రీ పి. వి. ఎస్. రామారావు వాదించారు.

సర్వోదయ సిద్ధాంతాలు

ఆచరణలో పెట్టాలని శ్రీ శంకర్‌రావ్‌దేవ్ ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబర్ 23— గాంధేయ సిద్ధాంతాలను రాజకీయ పార్టీలు ఆదిక గౌరవం ప్రాధాన్యత ఇచ్చుటలేదని, ఎన్నికల వలయంలో ఆయన పేరును ఒట్ల సంపాదనకు వినియోగించుకొనడం మాత్రం జరుగుతోందని. సర్వోదయ నాయకుడు శ్రీ శంకర్‌రావ్ దేవ్ విన్నఇక్కడ పత్రికా ప్రతినిధులకు తెలియచేశారు.

ప్రస్తుత సమాజ వ్యవస్థ ప్రజల అభిమతాలకు విరుద్ధంగా వున్నదని అందువల్లనే దేశంలో అశాంతి, అరాజకం ఏర్పడుతోందని ఆయన అన్నారు.

రాబోవు రెండు సంవత్సరాలు సర్వోదయ ఉద్యమానికి గడ్డురోజులని, సర్వోదయ సిద్ధాంతాలను తగురీతిని కట్టుదిట్టంగా ప్రచారం చేయకపోతే ఉద్యమానికే దెబ్బ తగులగలదని అన్నారు.

శ్రీ దేవ్ తమిళనాడు పర్యటన ముగించుకొని నిన్న ఇక్కడకు వచ్చారు. నిన్నరాత్రే రైలులో హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్ళారు.

ఆకాశవాణి

బుధవారం
డిసెంబర్ 25

విజయవాడ	హైదరాబాద్—బి
357. మీ (840 కిలోసై)	283 మీ (1060 కిలోసై)
ఉ॥ 6.00 వందేమాతరం, ప్రసార విశేషాలు 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పొలంపనులు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 హైదరాబాద్‌వలె, 7 45 హిందీపాఠం 8.15 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 మహిళా సమాజం, 1.30 ఆంగ్లంలోవార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.55 స్థానికప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 వాద్యబృందం. 6.30 క్రిస్మస్ గీతాలు. 6.45 తెలుగుబాట, 7.00 తెలుగులోవార్తలు. 7.15 పంటసీమలు, 7.45 నాటిక. 8.15 కల్పలత శ్రోతలు కోరిన పాటలు 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.30 సంగీతోత్సవం, 10.30 ఆంగ్లంలో వార్తలు. 10.35 జనగణ మన ప్రసార సమాప్తి.	ఉ॥ 6 30 వందేమాతరం 6.40 ఆంగ్లంవార్తలు, 6.45 సుగంసంగీత్ 7.00 ఖయాల్, మ॥ 2.00 చిత్రపథ్‌సే, 2.20 సుగంసంగీత్, సా॥ 8.30 సుగం సంగీత్, 8.45 హిందీలో వార్తలు 9.00 చిత్రపథ్‌సే, 10.30 జనగణమన ప్రసార సమాప్తి.
	మద్రాసు—ఎ
	416.7 మీ (720 కిలోసై)
	ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం. 6.30 నేటి కార్యక్రమ వివరణ. 6.40 ఆంగ్లంలోవార్తలు, 7.10 గాంధి చింతనై, 7.30 పామాలై, 8.15 ఎస్. భవాని. మీనాక్షి 8.45 చిత్రగానం, 10.30 మధుర గీతం, 10.55 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం, 1.30 చిత్రగానం. 1.40 వాద్యగోష్ఠి, సా॥ 5.30 సంగీత పాఠం, 6.00 విరామ సంగీతం. 6.15 సంగీతోత్సవం, 7.30 వ్యవసాయదారులకు, 8.00 రూపకం, 8.30 క్రిస్మస్-ప్రసంగం, 9.00ఆంగ్లంలోవార్తలు, 9.30 సంగీతోత్సవం, 11.30 జనగణమన. ప్రసారసమాప్తి.
	మద్రాసు—బి
	211.3 మి (1420 కిలోసై)
	ఉ॥ 6.55 వందేమాతరం, మంగళధ్వని 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీత మంజరి, 7.30 మద్రాసు ఎ వలె, 8.15 ఆంగ్లంలోవార్తలు, మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, 6 00 ఆంగ్లంలోవార్తలు, 6.05 మద్రాసు ఎ వలె, 6.30 హిస్టరీ మాష్టరు నాటిక, 7.00 తెలుగులోవార్తలు, 7.15సంగీతోత్సవం, 8.30చిత్రగానం, 9.00 అంగ్లంలో వార్తలు. 9.15 ఢిల్లీనుంచి రిలే, 10.35 వాతావరణసూచన. జనగణమన ప్రసార సమాప్తి

విజయవాడలో లంక అన్నపూర్ణ నృత్య ప్రదర్శన

శ్రీ నటరాజ కళామండలి ఆధ్వర్యాన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 23— కుమారి లంక అన్నపూర్ణ విన్న ర్యాతి శ్రీ నటరాజ కళామండలి అధ్వర్యాన రైస్‌మిల్లర్సు భవనంలో కూచిపూడి నాట్యప్రదర్శనఇచ్చి, పురప్రముఖుల మన్ననల నందుకొన్నది.

కుమారి అన్నపూర్ణ బాంగోపాల రంగ అభయానంతరం, వళ్ళెంపై నృత్యంచేసింది. అనంతరం శాస్త్రీయంగా భామకలాప ప్రదర్శన ఇచ్చింది.

శ్రీ వేదాంతం ప్రహ్లాదశర్మ హంగుదారుగా వ్యవహరించారు.

కుమారి అన్నపూర్ణ కూచిపూడి నాట్యం పుష్కరంపాటు శ్రద్ధాభక్తులతో నేర్చుకొన్నది. భారత ప్రభుత్వ అధ్యర్యాన సీపా, లడక్, టిబెట్, నేపాల్, బూటాన్ ప్రాంతాలలో ప్రదర్శనలను యిచ్చింది. ఆంధ్ర ప్రభుత్వం ఆడేశాను సారం జాతీయ రక్షణ నిధి సేకరణకు ఏలు రాష్ట్రాలలో ప్రదర్శనలు ఇచ్చారు.

భారత కేంద్ర సంస్కృతి సంస్థ అధ్యర్యాన జరుపబడిన అఖిలభారత నృత్య పోటీలలో పాల్గొని ఉపకార వేతనమును చేపట్టినది.

మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి మన్ననల నందుకొని 'భారత మాత ముద్దుబిడ్డ'గా పేర్కొనబడినది.

గుడివాడలో గీతా నృత్యనికేతనాన్ని నెలకొల్పి కూచిపూడి నాట్య బోధనకు ఉపక్రమించనున్నది.

సభానంతరం శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య అధ్యక్షతన సన్మాన సభ జరిగినది.

నటరాజ కళామండలి కార్యదర్శి శ్రీ కె. వి. పద్మనాభరావు రజిత పాత్రను బహూకరించారు.

శ్రీ

క్రీడాభిరామం

దక్షిణ మండలం రంజీట్రోఫీ

మద్రాసు జట్టుపై మైసూరు గెలుపు

మద్రాసు, డిసెంబర్ 23—

ఇక్కడ జరుగుతున్న దక్షిణ మండలం రంజీట్రోఫీ పోటీలో మద్రాసు జట్టును నేడు మైసూరు జట్టు ఓడించింది.

మూడు రోజులుగా జరుగుతున్న ఈ పోటీ కడపటిరోజున ఇక అట మూడున్నర గంటలు మిగిలివున్నదనగా మైసూర్ జట్టు విజయం సాధించింది.

కడపటి స్కోరు: మద్రాసు 139 పరుగులు 110 పరుగులు.

మైసూర్: తొమ్మిది వికెట్లకు 244 పరుగులుచేసి డిక్లేర్ చేసింది. రెండవ ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టం లేకుండా ఆరు పరుగులు.

అడిలైడ్ మ్యాచ్‌లో వెస్ట్ ఇండీస్ టీ స్కోరు

మూడువికెట్లకు 132 పరుగులు

అడిలైడ్, డిసెంబరు 23— దక్షిణ ఆస్ట్రేలియాతో జరుగుతున్న మ్యాచ్‌లో నేటి టీ విరామ సమయానికి వెస్టు ఇండీస్ జట్టు మూడు వికెట్ల నష్టానికి 132 పరుగులు చేసింది

వెస్ట్‌ఇండీస్ జట్టు గెలవడానికి 310 పరుగులు చేయాలి.

మద్రాసులో లాఠీచార్జి: ముగ్గురికి గాయాలు

రైల్వేహాకీ పోటీకి అంతరాయం

మద్రాసు, డిసెంబరు 23— మూకల హింసాత్మకచర్యలు. పోలీసుల లాఠీచార్జి వలన ఒక పోలీసుతోసహా ముగ్గురు వ్యక్తులకు గాయాలు తగలటంతో. ఇక్కడ ఎగ్మూరు స్టేడియంలో ఇంటిగ్రల్‌కోచ్ ఫ్యాక్టరీ జట్టును ఎత్తివేయవలసిన జట్టుకు జరుగుతున్న అంతర్-రైల్వే హాకీ ఫైనల్స్‌కు అంతరాయం వాటిల్లింది.

ఫైనల్స్‌లో గెలవడానికి ఎత్తివేయ రైల్వే జట్టును ఐ. సి. ఎఫ్. జట్టు ఒకే ఒక గోలుతో ఓడించింది. ఐ సి ఎఫ్. జట్టులోని సెంటర్ ఫార్వర్డ్ ఛార్జ్ అదనపు టైంలో వివాదాస్పదమైన గోలు చేయడంతో గందరగోళం ప్రారంభమైంది.

పోటీ అయిపోగానే. ఉత్సవానికి అధ్యక్షతవహించడానికి గవర్నరీ సర్దా ఉజ్జల్ సింగ్, ఆయన సతీమణి కూర్చున్న వేదిక వద్దకు జనం విరుచుకుపడ్డారు. జనాన్ని చెదరగొట్టడానికి పోలీసులు లాఠీలు ఉపయోగించారు. గవర్నరు. ఆయన సతీమణి అక్కడ నుంచి వెళ్ళిపోయారు. బహుమతి ప్రదానం జరుగలేదు.

మొదటుగా అదేనందుకు ఆట స్థలం నుంచి నిష్క్రమించవలసిందిగా ఆదేశించబడిన ఎత్తివేయ రైల్వేజట్టు అంగాడు బల్ బీసింగ్ పైపుకు ఒక ప్రేక్షకుడు పరుగెత్తుకొని వోతూవు దిగా ఒక పోలీసు అపడానికి ప్రయత్నించినట్టు, అనంతరం గందరగోళం ప్రారంభమైందని పోలీసులు అంటున్నారు.

పోలీసును ప్రేక్షకుడు కొట్టగా. పోలీసు తిరిగి కొట్టాడని. ఇద్దరికి స్వల్పంగా గాయాలు తగిలాయని. ఆ ప్రేక్షకుని విర్పం ధంలోకి తీసుకొన్నారని తెలుస్తున్నది.

మెదక్ జిల్లా క్రీడోత్సవాలు

సంగారెడ్డి డిసెంబరు 23— మెదక్ జిల్లా క్రీడల పోటీలు. జిల్లా ఉన్నత పాఠశాలం క్రీడల పోటీలు సంయుక్తంగా ఇక్కడి స్టేడియం గ్రౌండులో నాలుగు రోజులపాటు జయప్రదంగా జరిగాయి

క్రీడల పోటీలకు మెదక్ జిల్లా. నెహ్రు జిల్లా శ్రీ కె హెచ్. భూషణరావు లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు.

జిల్లా కలెక్టరు, క్రీడామండలి అధ్యక్షులు శ్రీ వి పి. రామారావు స్వాగతం పలుకుతూ జిల్లా నలుమూలల నుంచి వెయ్యిమందికి పైగా క్రీడల పోటీలలో పాల్గొంటున్నారన్నారు.

ఫుట్‌బాల్ బాస్కెట్‌బాల్, హాకీ, కబడ్డీ వంటి పోటీలు జరిగాయి.

బహుమతి ప్రదానోత్సవానికి ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ జనరల్ మేనేజర్ శ్రీ ఎం, ఆర్. పాయ్ అధ్యక్షత వహించారు,

సంయుక్త కార్యదర్శి శ్రీ వి.ఎస్. జాన్ నివేదికను సమర్పిస్తూ, ఈ సంవత్సరం జిల్లాలోని పాఠశాలలు, కళ్ళుల నుంచి మొత్తం 143 టీములు క్రీడల పోటీలలో పాల్గొన్నాయని చెప్పారు, ఉన్నత పాఠశాల క్రీడామండలి ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఎస్. రత్నయ్య తమ నివేదికను సమర్పించారు.

స్థానిక పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ ఆగమయ్య క్రీడలపోటీలను అభివర్ణిస్తు గేయాన్ని గానం చేశారు.

స్త్రీలకు సంబంధించిన టేబుల్ టెన్నిస్ పోటీలలో సింగిల్స్ శ్రీమతి రషీదా సుల్తానా ప్రథమ బహుమతిని, శ్రీమతి శాంతారెడ్డి ద్వితీయ బహుమతిని డబుల్స్ శ్రీమతులు రాజకుమారి, పి. శాంతారెడ్డి ప్రథమ బహుమతులను, శ్రీమతులు రాజామణి, రషీదా సుల్తానా ద్వితీయ బహుమతులను పొందారు.

శ్రీ ఎం. ఆర్. పాయ్ సతీమణి శ్రీమతి తారా పాయ్ బహుమతి ప్రదానం చేశారు.

జిలా పరిషత్తు ఉపకార్యదర్శి శ్రీ పై. సాంబశివరావు వందనసమర్పణం చేశారు.

పామర్రులో చెడుగుడు, బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు

పామర్రు, డిసెంబరు 23— కృష్ణాజిల్లా పామర్రులో వచ్చేనెల ఆరునుంచి తొమ్మిదవ తేదీవరకు కృష్ణాజిల్లా స్థాయిలో చెడుగుడు, బాల్‌బ్యాడ్మింటన్ ఫైనల్స్ ఆటలపోటీలను నిర్వహిస్తారు.

ఆటగాండ్రు తమ టీముల పేర్లను ఈ నెల 31 వ తేదీలోగా "శ్రీ విమ్మగడ్డ సత్యనారాయణ, పామర్రు, కృష్ణా జిల్లా" చిరునామాకు పంపవచ్చు.

బందరులో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ స్థాపన

బందరు, డిసెంబరు 23— స్థానిక క్రీడాకారులు మొన్న సమావేశమై బాస్కెట్ బాల్ అసోసియేషన్‌ను ఏర్పాటుచేశారు.

స్థానిక కళాశాలల ప్రిన్సిపాల్స్ ప్రొటెక్టర్స్‌గా వున్నారు, అధ్యక్షులుగా శ్రీ ఎస్.ఆర్. వై ప్రసాద్, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు టి. రవీంద్రనాథ్, ఎం.ఎస్ పి.ఆర్. స్వామి, వి. మురహరిరావు, పి. చంద్రిపాల్, కె. శామ్యేల్, డి.పి.ఎస్.ఆర్.కె. స్వామి, కార్యదర్శిగా శ్రీ ఎం. కె. శిర్క, సంయుక్త కార్యదర్శులుగా శ్రీ యు తు లు ఎస్. ఎ. హెహ న రావు, టి. జగన్మోహనరావు, కోశాధికారిగా శ్రీ ఎన్. నాగేశ్వరిరావు ఎన్నికయారు.

పోస్టుమాస్టర్ జనరల్ అమలాపురం రాక

అమలాపురం, డిసెంబరు 23— గత సెప్టెంబర్ 19 వ తేదీ సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులను సస్పెండ్ చేసినందున ప్రజా సౌకర్యాలకు ఇబ్బందికలిగిందని, ఆ వుద్యోగులపై ఉన్న కేసులను ఉపసంహరించాలని కోరుతూ మునిసిపల్ చైర్మన్, పార్లమెంటు మాజీ సభ్యులు శ్రీ నల్లా రెడ్డినాయుడు, తదితర ప్రతినిధులు ఇటీవల కోనసీమ ప్రాంతాన్ని సందర్శించిన పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ డి ఎం రామచంద్రానికి వినతి పత్రం సమర్పించారు.

పోస్టుమాస్టరు జనరల్‌వెంట సూపరింటెండెంటు శ్రీ ఎన్. వి. ఎస్. సోమయాజులు, శ్రీరామరత్నం వున్నారు



నేటినుంచి హైదరాబాద్, విజయవాడలలో పర్యటిస్తున్న శ్రీ మహేష్‌యోగి

జగ్గయ్యపేట వద్ద ముగ్గురి దుర్మరణం

రెండు చిన్నకార్లు ఢీకొన్న ఫలితంగా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

జగ్గయ్యపేట, డిసెంబరు 23— జగ్గయ్యపేటకు సుమారు రెండున్నర మైళ్ళ దూరంలో ఈ నెల 21 వ తేదీ మధ్యాహ్నం రెండు చిన్న కార్లు ఢీకొనగా ముగ్గురు వ్యక్తులు మరణించారు.

హైదరాబాద్ నుంచి విజయవాడవస్తున్న చిన్న కారులో బిన్ని కంపెనీ మేనేజరు శ్రీ నాదెళ్ళ రామచంద్రరావు, కంపెనీ ఏజంటు శ్రీ కె. నాగేంద్రరావు భార్యా పిల్లలతో ప్రయాణం చేస్తున్నారు. అదే సమయంలో విజయవాడనుంచి హైదరాబాద్‌కు మే అండ్ బేకర్ కంపెనీ సూపర్‌వైజరు శ్రీ వి. వి. ఎస్. ప్రకాశ్. మెకానిక్ ఎద్దారావు మరొక కారులో ప్రయాణం సాగిస్తున్న సమయంలో ఈ సంఘటన గింజరిది.

బిన్ని కంపెనీ కారుడ్రైవర్, మేనేజర్ రామచంద్రరావు తమ సీట్లలోనే మరణించారు. అనంతరం మేనేజర్ నాలుగు సంవత్సరాల బాలుడు జగ్గయ్యపేట ఆసుపత్రిలో మరణించాడు.

తీవ్రంగా గాయపడినవారిని హైదరాబాద్‌కు తరలించారు.

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి డాక్టరు వి రామకృష్ణారెడ్డి ఆయన సిబ్బంది ప్రథమ చికిత్స చేశారు.

తాలూకా డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంటు శ్రీ జి. రాఘవరెడ్డి దర్యాప్తు ప్రారంభించారు.

ఎర్రగడ్డ క్షయ ఆస్పత్రి రోగుల దయనీయస్థితి

ఆరోగ్య మంత్రికి విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 23— ఎర్రగడ్డలోని ప్రభుత్వ క్షయ ఆస్పత్రిలో ఇన్-పేషంట్లకు తగినంత ఆహార లభించడంలేదని, మందులులేవని అతితీవ్రంగా ఆరోపిస్తూ, రాష్ట్ర ఆరోగ్య మంత్రికి ఆస్పత్రి ఇన్-పేషంట్లు ఒక వినతిపత్రం సమర్పించారు. వారు ఆ వినతి పత్రంలో ఇలా పేర్కొన్నారు,

"ఇప్పటి వరకు పేషంట్లకు రోజుకు రెండు పూటల మాంసం, పండ్లు. గుడ్లు వెన్న, బలవర్ధక ఔషధాలు ఇచ్చేవారు, ప్రతి రోగికి తగినంతఆహారం లభించేది,

"కొంత కాలం నుంచి రోగులకు రోజుకు ఒక పూటే మాంసం లభిస్తున్నది. అదైనా తలకు 20 నుంచి 25 గ్రాముల వరకే ఇస్తున్నారు. ఇక వరి అన్నం కూడా తలకు 150 నుంచి 200 గ్రాములు మధ్యాహ్న భోజనానికి, రాత్రికి వంద నుంచి 200 గ్రాముల వరకు పెడుతున్నారు.

"చాలా మంది రోగులు అర్ధాకలితో మాడిపోతున్నారు.

"పూర్వం వరి అన్నం సాయంత్రం మూడున్నర నాలుగు మధ్య లో పెట్టేవారు. ప్రతి రోజు గ్రుడ్డు, "స్వీట్‌లైమ్" ఇచ్చేవారు. ఎడిహేను రోజులు నుంచి స్వీట్ లైమ్ లేదు. ఈ నెల 12 నుంచి గ్రుడ్లు మానివేశారు.

"ఈ సంగతినే అధికారుల దృష్టికికొనిపోగా నలభై మంది పేషంట్లను విడుదల చేసివేశారు.

ఆ వినతి పత్రంలో ఇంకా ఇలావుంది:

"మందులు కూడా తిన్నగా సప్లయి చేయడం లేదు. ఏ రోగికి పి. ఎ. యస్. గ్రాన్యూల్స్ ఇవ్వడం లేదు, ఈ మందు స్టాకులో లేదని ఆస్పత్రి అధికారులు చెబుతున్నారు.

"కొంత కాలం క్రితం రోగులకు మన క్షేమం వికాసం కోసం ఏర్పరచబడిన రేడియో, విద్యుత్ పొదుపు మిషచేత ఆపివేశారు."

"వేడినీరు సప్లయి కూడా నిలిపివేశారు",

డాక్టరు ప్రతినిత్యం వార్డులనుచూడడం లేదని. రోగులు వైద్యులను చూడనీయడం లేదని. తమ బాధలను చెప్పుకొనీయడం లేదని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు,

"కొంతకాలంక్రితం ఆస్పత్రిలో నినిమా ప్రదర్శనలు జరిగేవి గాని వాటిని ఇప్పుడు పూర్తిగా రద్దు చేశారని వారు మంత్రికి తమ గోడును తెలియజేసుకొన్నారు.

వారం రోజులు లోపుగా సముచిత చర్య తీసుకొనక పోతే నిరశనవ్రతం ప్రారంభించ గలమని రోగులు ఆ వినతిపత్రంలో సూచించారు.

కలకత్తా, డిసెంబర్ 23— వేలాది మహమ్మదీయులు నిన్న ఇక్కడ ఈద్ పండుగ జరుపుకున్నారు.

నఖోడా మసీదులోను, ఇతర చోట్ల వేలాది మహమ్మదీయులు ప్రార్థనలు జరిపారు.

"తొలకరి తరువాత పచ్చి ఎరువు పంటలు మంచివి"

నాగార్జునసాగర్ ఇంజనీర్ల సభలో వ్యవసాయశాఖాధికారి సూచన

విజయపురి, డిసెంబరు 23—

తొలకరి తరువాత పచ్చిఎరువు పంటలను పండించిన అనంతరం వరి పంటకు అవి భూసారాన్ని పెంచగలవు కనుక; కలిపి దున్నివేయడం మంచిదని వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ ఎల్. వెంకటరత్నం నాగార్జునసాగర్ ఇంజనీర్ల సంస్థ సాంకేతిక సమావేశంలో అన్నారు.

ఇటీవల ఇక్కడ నాగార్జున సాగర్ కాలువల చీఫ్ ఇంజనీరు శ్రీ వి. సూర్యనారాయణ అధ్యక్షతన ఇంజనీర్ల సంస్థ నాగార్జునసాగర్ సబ్-సెంటర్‌లో సాంకేతిక సమావేశం జరిగింది.

"పంటపద్ధతులు-నేద్యపునీటి పొదుపు" అన్న అంశంపై శ్రీ వెంకటరత్నం కూడా ప్రసంగిస్తూ, ఖరీఫ్ పంట కాలంలో ఆయకట్టుకింద వరిపంట, అపరాలు. ప్రత్తి, జనుము, వేరుశనగ వంటి వ్యాపారపంటలు పండించడం మంచిదని సలహా ఇచ్చారు.

నాగార్జునసాగర్ ఆయకట్టు కింద పండించదగిన వివిధ రకాల పంటలు, వాటితోబాటు పచ్చి ఎరువులు, రసాయనిక ఎరువులు వినియోగించే విధానాల గురించి శ్రీ వెంకటరత్నం వివరించారు.

డెపాగ్ పద్ధతి కింద వరిమడ్డి పోవే విధానాన్ని ఆయన వర్ణించారు.

అగ్రికల్చరల్ ఇంజనీర్ శ్రీ సుబ్బరాజు మాట్లాడుతూ, వరాలు బాగా పడడంచేత, సాగర్ డాం స్పిల్‌వేపై పొర్లిపోయేటట్టు నీరు వుండడం వలన ఖరీఫ్‌పంట కాలంలో నీటిని పొదుపుగా వాడుకొనే ప్రసక్తి రాదని అంటూ. ఆయకట్టు ప్రాంతంలో వరిపంటకు నేద్యపు నీటిని సమృద్ధిగా ఉపయోగించుకొనవచ్చునని సూచించారు.

రాబీ పంటకాలంలోనే వరాలు వెనుక పడతాయి కనుక, రిజర్వాయర్‌లో జలవిధి తక్కువగా వుంటుంది కనుక నీటిని పొదుపుగా వాడుకొనే ప్రసక్తి ఏర్పడుతుందని, కనుక వరికన్న తక్కువ నీరు కావలసిన వేరుశనగ, గోధుమ వంటి మెట్ట పంటలను రిజర్వాయరులో ఎప్పుడు తగినంత నీరు వుండడానికి గాను రాబీపంట కాలంలో పండించాలని అయన సూచించారు.

ఉపకేంద్రం కార్యదర్శి డాక్టర్ పురుషోత్తం వందన సమర్పణ చేశారు.

హైదరాబాద్‌లో జాతీయ విద్యాగోష్ఠి

హైదరాబాద్, డిసెంబరు 23— విద్యారంగంలో వున్న ప్రాథమిక లోటుపాట్లను పరిశీలించి జాతీయ అభివృద్ధికి అనుగుణంగా ప్రత్యామ్నాయ కార్యక్రమాన్ని రూపొందించే నిమిత్తం వచ్చే జనవరి 19, 25వ తేదీలలో జాతీయ గోష్ఠి ఒకటి ఇక్కడ ఏర్పాటు చేయడానికి అఖిల భారత విద్యార్థి సమాఖ్య నిర్ణయించిందని సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. సుధాకరరెడ్డి తెలియజేశారు.

ఈ గోష్ఠిలో సాధించిన పరిజ్ఞాన ప్రతిపత్తిపై విద్యారంగంలో మార్పుకు దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని నడపాలని ఈ సమాఖ్య ఉద్దేశిస్తున్నది.

దేశంలో వివిధప్రాంతాల నుంచి వైస్-ఛాన్సలర్లు, ప్రొఫెసర్లు, ప్రముఖ విద్యావేత్తలు గోష్ఠిలో పాల్గొంటారు.

అంతర్జాతీయ విద్యార్థుల సంఘం, ప్రజాస్వామిక యువజన ప్రపంచ సమాఖ్య. వియత్నాం ప్రజారిపబ్లిక్, కొరియా, జపాన్, సింహళం, క్యూబా, రష్యా దేశాల నుంచి సౌహార్ద ప్రతినిధులను ఆహ్వానిస్తున్నారని కూడా శ్రీ సుధాకరరెడ్డి ప్రకటించారు.

పంచదార ఫ్యాక్టరీల వర్కర్లకుస్వల్ప వేతనాలు

ఐ. ఎన్. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి విమర్శ

హైదరాబాద్, డిసెంబర్ 23— పంచదార ఫ్యాక్టరీల యజమానులు పనివారికి స్వల్పవేతనాలిస్తున్నారని, మూడు సంవత్సరాల క్రితం ఏర్పాటైన పంచదార పరిశ్రమల రెండవ వేతనాల సంఘం ఇతర పరిశ్రమల వేతనాల సంఘాలవలె కనీసం మధ్యంతర సహాయాన్నియినా ప్రతిపాదించలేదని రాష్ట్ర ఐ. ఎన్, టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ సిహెచ్. మల్లారావు విచారం వ్యక్తపరచారు.

వివిధ పంచదార పరిశ్రమలలో వచ్చిన లాభాలలో వర్కర్లకు 30 శాతం బోనస్ ముట్టాలని ఆయన పేర్కొన్నారు.

నిరుద్యోగసమస్యకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమం

అఖిల భారత విద్యార్థి సమాఖ్య నిర్వహిస్తుందని కార్యదర్శి విపరణ

హైదరాబాద్, డిసెంబర్ 23— నిరుద్యోగ సమస్యకు వ్యతిరేకంగా ఈ నెల 29 వ తేదీ నుంచి మూడు రోజులపాటు ఢిల్లీలో జాతీయ మహాసభను అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏర్పాటు చేస్తుందని సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. సుధాకరరెడ్డి తెలియజేశారు.

ఇక్కడ వత్తికా సమావేశంలో ప్రసంగిస్తూ నేడు దేశంలోని యువజనులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య నిరుద్యోగమని, గత 21 సంవత్సరాలలో ప్రభుత్వ విధానాలు ఈ సమస్యా నివారణకు తోడ్పడడం కాకుండా దాని పెరుగుదలకు అవకాశమిచ్చాయని, అయితే ఈ సమస్యా పరిష్కారానికి ప్రభుత్వంపై వత్తిడితెచ్చే నిమిత్తం విద్యార్థి సమాఖ్య దేశవ్యాప్తంగా మూడుమ్మడి కార్యక్రమం చేపట్టనున్నదని శ్రీ సుధాకరరెడ్డి తెలియజేశారు.

ఆయన తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిలో అభ్యర్థి తన పేరును నమోదు చేసినప్పుడు అతనికి గ్యారంటీ ఇవ్వాలని. ప్రభుత్వం ఒక సంవత్సరంలోగా అతనికి ఉద్యోగవసతి కల్పించడంలో విఫలమైతే నిరుద్యోగభృతి ఇవ్వవలసి వున్నదని పేర్కొన్నారు.

రిట్రెంచిమెంటు, ఆబోలిషన్‌లను నిషేధించాలని ప్రభుత్వాన్ని కోరుతూ సాంకేతిక సంస్థలలో ప్రవేశాలపై కొత విధించవద్దని శ్రీ రెడ్డి అభ్యర్థించారు.

నిరుద్యోగ సమస్య తీవ్రతను ప్రభుత్వ దృష్టికి తెచ్చే నిమిత్తం ఈసమాఖ్య మొన్న ఇక్కడ ప్రదర్శనలు జరిపి ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించింది.





అధికాహారోత్పత్తి చేయగోరేవారు ఉత్తమమైన



డీజల్ ఇంజనులను కోరుకుంటారు.

TAGAVI అమోదం పొందబడినది

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
అసోసియేటెడ్ ట్రేడ్స్,
(డక్కన్)
'తెయిజి హౌస్టన్'
H P 150 PM
8570/2 రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్-3
పోస్టు బాక్సు నెం: 1620.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2,
Editor : Narla Venkateswara Rao.